18 వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 24 సెప్టెంబర్ 2024 పేజీలు 11





# హైడ్రా కూల్చివేతల పరిశీలన

## ఎంపీ ఈటల

- పేదలపై ఇలాగే వ్యవహరిస్తే పతనం తప్పదు
- పేదల బతుకులంటే అంత చులకనా...?
- హైడ్రా బాధితుల పక్షాన ఉద్యమిస్తాం : ఎంపీ ఈటల రాజేందర్




కూకట్ పల్లి మేజర్ న్యూస్: హైడ్రా కూల్చివేతలతో నష్టపోయిన వారికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూకట్ పల్లి నల్లచెరువు సమీపంలో హైడ్రా అధికారులు ఆదివారం కూల్చివేసిన ప్రాంతాన్ని ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి పేదల బతుకులు అంటే అంత హీనంగా కనిపిస్తున్నాయా...? అని ప్రశ్నించారు. ఆ పేదలు ఓట్లు వేస్తేనే గద్దెనెక్కినమనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల బ్రతుకుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం హీనంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. శని, ఆదివారాల్లో కోర్టులు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండవని, ఆ రోజుల్లో కూల్చివేతలు చేస్తున్నారా..? అని ప్రశ్నించారు. హైడ్రా అధికారులు షెడ్లను కూల్చి వేయడమే కాకుండా అక్కడ ఉన్న వస్తువులు పనికిరాకుండా వాటిపై బుల్ డోజర్లు ఎక్కించి కక్షపూరితంగా వ్యవహరించడం దురదృాఎష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెరువుల కాపాడలనుకుంటే ముందుగా చెరువుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భూములను లెక్కించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ భూములకు నష్ట పరిహారం చెల్లించి చెరువులను కాపాడాలని సూచించారు. చెరువులను కాపాదాలనే చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటే ముందుగా హుస్సేన్ సాగర్ తో పాటు నగరంలో కలుషితం అయిన అన్ని చెరువులను ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. బాధితులకు సరైన న్యాయం జరగని పక్షంలో బాధితులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### ప్రజావాణికి వెల్లువెత్తిన

# విజ్ఞప్తులు

- జిహెచ్ఎంసి పరిధిలో ప్రజావాణి కి నేడు 164 ఆర్జీలు
- ప్రజావాణి విజ్ఞప్తుల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి
- జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించడం పై ఆయా అధికారులు ప్రత్యేక దృాఎష్టి సారించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కారానికి నగరం నలుమూలల నుండి ప్రజలు తరలి వచ్చారు. కమిషనర్ ఆమ్రపాలి కాట ఒకొక్కరి సమస్యను అడిగి తెలుసుకుంటూ విజ్ఞప్తులను స్వీకరించారు. ఆయా ఆర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... జాప్యం లేకుండా ప్రజావాణిలో వచ్చిన విన్నపాలపై దృాఎష్టి సారించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయా విభాగాల అధికారులకు సూచించారు. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 7 విన్నపాలు రాగా సంబంధిత అధికారులకు పరిష్కారానికి పంపారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 72 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ 48, హౌసింగ్ 6,

మిగతా 2లో

### కావూరీహిల్స్ పార్క్‌లో

## అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన హైడ్రా

- స్పోర్ట్స్ అకాడమీని అన్యాయంగా కూల్చేశారని నిర్వాహకులు ఆరోపణ
- కోర్టు ఆదేశాలతోనే తొలగించామన్న హైడ్రా చీఫ్ రంగనాథ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూములు, చెరువులు కుంటలలో ఆక్రమణలను తొలగించే పనిలో హైడ్రా దూసుకుపోతోంది. భారీ నిర్మాణాలను, ఖరీదైన విల్లాల విషయంలోనూ వెనుకడుగు వేయడంలేదు. తాజాగా సోమవారం ఉదయం మాదాపూర్‌లో హైడ్రా బుల్డోజర్లు

మిగతా 2లో

### ఉప్పల్ నియోజక వర్గ

# అభివృద్ధికి తగిన కృషి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,మేజర్ న్యూస్. ఉప్పల్ నియోజక వర్గ అభివృాఎద్ధికి తగిన కృాఎషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కోన్నారు. సోమవారం కాప్రా డివిజన్ పరిధిలోని జనప్రియా ఆరెంజ్ ప్రతిష్ట కాలనీలో రూ.. 72లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన అండర గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో



# కబ్జా కోరల్లో పార్కు స్థలాలు..!

- హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఆక్రమణలు
- గతంలో ఫిర్యాదు చేసినా ఆగని దౌర్జన్యాలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- హైడ్రాను కబ్జాలపై కూడా అమలు చేయాలని స్థానికుల వేడుకోలు
- మన్సూరాబాద్ డివిజన్ శివంహిల్స్‌లో కబ్జా అవుతున్న పార్కు స్థలాలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హైడ్రా.. ఇప్పుడు ఈ పేరు వింటేనే చెరువు స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేసిన వారిలో ఒణుకు పుడుతోంది. ప్రస్తుతం తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో హైడ్రా అమలు అవుతున్నా, భవిష్యత్‌లో జిల్లాలకు కూడా పాకుతుందని అక్రమదారుల్లో గుబులు మొదలయ్యింది. కానీ, ఇదే హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో పార్కులను కబ్జాలు చేసి దర్జాగా నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై హైడ్రా ఓ కన్నేయాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్లో పదుల సంఖ్యలో పార్కు స్థలాలు కబ్జా అయ్యాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌డ్డి ప్రత్యేక దృష్టి పెట్టి గ్రేటర్ పరిధిలో ఉన్న కాలనీల్లో హైడ్రా ద్వారా చర్యలు చేపట్టి పార్కు స్థలాలను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మన్సూరాబాద్ డివిజన్ శివంహిల్స్ కాలనీలో పార్కు స్థలాలు కబ్జా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గంలో పదుల సంఖ్యలో పార్కు స్థలాలు కబ్జాకోరల్లో చిక్కుకున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా కాన్‌స్టెన్సీలోని మన్సూరాబాద్ డివిజన్‌లో ఉన్న బొమ్మల గుడి ప్రాంతంలో శివ్వంహిల్స్ కాలనీలో తొమ్మిది పార్కు స్థలాలు ఒక్కొక్కటి సుమారు 200 గజాల నుంచి 600 గజాలకు పైగా ఉన్నాయి. ఈ పార్కులను కాలనీ వాసులు ఉపయోగించుకుంటున్నారు. గతంలో కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలను సృష్టించి, ఈ స్థలం తమదేనంటూ రాత్రికి రాత్రి నిర్మాణలు చేపట్టేందుకు జేసీబీలతో తవ్వకాలు జరిపారు. మొత్తం 9 పార్కులల్లో 4 పార్కులు కబ్జాకు గురయ్యాయి. ఆయా పార్కు స్థలాలు ఓపెన్‌గా ఉండడంతో కాలనీ వాసులను బెదిరింపులకు గురి చేసిన కొందరు అక్రమార్కులు పార్కు బోర్డులను తొలగించి ఆ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టారు. పార్కు నెంబర్.1లో పదేండ్లకు పైగా అనేక ఈవెంట్లు చేసుకుంటున్నా ఆ స్థలాన్ని కూడా తమదేనంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో కాలనీ వాసులందరూ కలిసి అప్పటి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు అప్పటి టీపీవోను సస్పెండ్ చేశారు.





**రాత్రికి రాత్రి నిర్మాణాలు..** శివంహిల్స్ కాలనీలోని పార్కులను కబ్జా చేస్తున్న అక్రమార్కులు కాలనీ వాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతున్నారు. రాత్రి సమయాల్లో జేసీబీ వాహనాలతో వచ్చి పార్కు స్థలాల్లో గుంతలు తీస్తూ నిర్మాణాలకు పాల్పడుతున్నారు. ఎవరైనా స్థానికులు వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేయగా, వారిపై దాడులు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పైగా రాత్రి సమయాల్లో డ్రింకింగ్ చేసి వస్తున్న వారిని చూసి ఎవరూ కూడా దగ్గరకు వెళ్లేందుకు సాహసించడం లేదని అంటున్నారు.

**హైడ్రాతో మార్పు...** హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేపట్టిన చెరువులను ఆక్రమించి కట్టిన కట్టడాలను కూల్చివేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిలో మాత్రం గుబులు మొదలయ్యింది. కాగా, ఈహైడ్రాను పార్కు స్థలాల రక్షణకు కూడా ఉపయోగించాలని నగర ప్రజలు కోరతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ పట్టణ శివారు ప్రాంతాల్లో కబ్జాకు గురవుతున్న పార్కు స్థలాలను కాపాడేందుకు కూడా ఈ హైడ్రాను ఉపయోగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. గజానికి సుమారు రూ.30 వేల నుంచి రూ.45 వేలకు పైగా పలికే ఈ స్థాలాలను ఆక్రమించి సొమ్ము చేసుకునే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**సీఎం రేవంతడ్డి ప్రత్యేక దృష్టిపెట్టాలి..**
**– శ్యాంసుందర్‌రెడ్డి, శివంహిల్స్ కాలనీ అధ్యక్షుడు**



తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హైడ్రా ద్వారా అక్రమ నిర్మాణాలను కూల్చి ప్రభుత్వ స్థలాలను కాపాడటం ఎంతో సంతోషంగా ఉన్నది. కానీ, కాలనీల్లో కబ్జాకు గురవుతున్న పార్కు స్థలాలను కూడా కాపాడాలి. మా కాలనీలో మొత్తం తొమ్మిది పార్క్ స్థలాలు ఉన్నాయి. ప్రస్తుతం ఆయా స్థలాలను కాపాడుకుందామంటే కొందరు కబ్జాదారులు మాదేనని వస్తూ పేపర్లు చూపిస్తూ దౌర్జన్యానికి దిగుతున్నారు. పేపర్లను చూపించాలని అడిగితే ఇతరులు విక్రయించారని ఒకరిపై ఒకరు చెబుతూ రాత్రికి రాత్రి నిర్మాణాలను చేపడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంతడ్డి హైడ్రా ద్వారా కబ్జాకు గురైన చెరువులను కాపాడుతున్నట్లే, కాలనీల్లో పార్కు స్థలాలను కాపాడాలని విజ్ఞప్తి.







## రైఫిల్ షుటింగ్ టోర్నమెంట్‌లో స్వర్ణ పతకం సాధించిన జియాగూడ నివాసి దర్పల్లి తేజస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇంటర్ స్కూల్ డిస్ట్రిక్టు లెవల్ రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్ 2024-25లో అండర్-14 వయస్సులో పిస్టోల్ విభాగంలో జియాగూడకు చెందిన విద్యాశ్రీ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న దర్పల్లి తేజస్ స్వర్ణ పతకంను సాధించిన మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా దర్పల్లి తేజస్ మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన తన వ్యక్తిగత కోచ్ అల్లూరి ప్రసన్నకుమార్,తన తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందన్నారు. ఆదివారం స్టేట్ స్కూల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని మదీనా పబ్లిక్ స్కూల్‌లో ఈనెల 21వ తేదినుంచి 22వ తేదివరకు నిర్వహించిన రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్‌లో గెలుపొందిన విజేతలకు హైదరాబాద్ రైఫిల్ షూటింగ్ ఫిజికల్ డైరెక్టర్ ఏ. జోసఫ్ జోనాల్డ్ ప్రత్యేకంగా మెడల్స్, సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ విజయ్ శేఖర్,అనితా రెడ్డి,వెంకట లక్ష్మి,కోచ్‌లు సయ్యద్ అబ్రార్ హుస్సేన్,సహస్రశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజక వర్గ అభివృద్ధికి తగిన కృషి

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని పలు అభివృాఎద్ది పనులను పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ డీజిఎం సతీష్,ఎఈ రోహిత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్,ఇంద్రయ్య, శ్రీకాంత్,బద్రుద్దీన్,కోండల్ గౌడ్ కాలనీ వాసులు పాల్గోన్నారు.

### కావూరీహిల్స్ పార్క్‌లో
## అక్రమ నిర్మాణాల కూల్చివేసిన హైడ్రా



**మొదటి పేజి తరువాయి :** తొలగింపులు చేపట్టాయి. కావూరీహిల్స్ లోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసాయి. స్థానిక పార్కులో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ అకాడమీ నిర్మాణాలను హైడ్రా అధికారులు తొలగించారు. కొంతకాలంగా ఈ అకాడమీపై కావూరిహిల్స్ అసోసియేషన్ ఫిర్యాదు చేస్తుండడంతో తాజాగా రంగంలోకి దిగిన హైడ్రా.. బుల్డోజర్లతో అక్రమ నిర్మాణాలను తొలగించింది.కావూరీహిల్స్ పార్క్ అంటూ అధికారులు అక్కడ బోర్డు ఏర్పాటు చేశారు. అయితే, కావూరీహిల్స్ అసోసియేషన్ నుంచి ఈ స్థలాన్ని లీజుకు తీసుకుని స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేశామని నిర్వాహకులు చెబుతున్నారు. 25 ఏళ్లకు లీజుకు తీసుకున్నామని, ఆ గడువు పూర్తికాకముందే తొలగిస్తున్నారని ఆరోపించారు. అయితే, కోర్టు ఆదేశాలతోనే కావూరీహిల్స్ పార్క్ లో ఆక్రమణలను తొలగించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు.

## ప్రజావాణికి వెల్లువెత్తిన విజ్ఞప్తులు



**మొదటి పేజి తరువాయి :** రెవెన్యూ 5, ఎఫ్.ఏ 4, హెల్త్ 3, ఎస్టేట్ 2, ఎల్.డబ్ల్యూ.ఎస్, ఎలక్ట్రికల్, సి.ఈ మెయింటెనెన్స్, వెటర్నరీ విభాగాలకు ఒకటి చొప్పున విన్నపాలు వచ్చాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 92 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 54, ఎల్బీనగర్ జోన్ లో 14, సికింద్రాబాద్ జోన్ లో 11, శేరిలింగంపల్లి జోన్ లో 09, చార్మినార్ జోన్ లో 3, ఖైరతాబాద్ జోన్ లో ఒక అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్లు నళిని పద్మావతి, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, యాదగిరి రావు, పంకజ, సిసిపి శ్రీనివాస్, అడిషనల్ సిసిపి ప్రదీప్ కుమార్, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకన్న దర్శనం చేసుకున్న బీజేపీ నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని సోమవారం సుప్రభాత సేవలో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నేతలు దర్శనం చేసుకున్నారు. స్వామి వారిని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా (ఎస్సీ మోర్చా) ఉపాధ్యక్షులు బరిగెల జ్ఞానేశ్వర్ తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి దర్శనం చేసుకున్నట్లు తెలిపారు.

# అక్టోబర్ 4 నుంచి 13 వరకు శ్రీ వారి బ్రహ్మోత్సవాలు

- వనస్థలిపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ
- ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎసిపి కాశిరెడ్డి, సిఐ అశోక్‌రెడ్డి
- ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తాం
- శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో కొలిచే వనస్థలిపురంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య తెలిపారు. అక్టోబర్ 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరుగనున్న శ్రీ వారి బ్రహ్మోత్సవాలను పుర స్కరించుకొని సోమవారం ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మయ్య బ్రహ్మోత్సవాల వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమనికి వనస్థలిపురం ఎ.సి.పి కాశిరెడ్డి, సి.ఐ అశోక్‌రెడ్డిలు ముఖ్య అతిధిగా హాజరై ఆలయ కమిటి ప్రతినిదులతో కలిసి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎసిపి కాశిరెడ్డి మాట్లాడుతూ ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ శాఖ నుంచి తగిన సహకారం ఉంటుందని తెలిపారు. స్వామి వారి ఉత్సవాలు ఘనంగా జరిపించడానికి ఆలయ కమిటి చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను ప్రతి సంవత్సరం మాదిరిగా అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటి నిర్ణయించిందని ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయంలో నిత్యన్నదానం, నిత్య హోమాలు, నిత్య పారాయణం కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన ఈ సందర్భంగా కొలిశెట్టి లక్ష్మయ్య తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటి కార్యదర్శి సత్యనారాయణ, అప్పారావు, అనూప్ చక్రవర్తి, రామలక్ష్మి, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కోడానికోసం నిర్వహించిన వివిధ అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు,నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్,ఎం.ఏ.యు.డి. ప్రిన్సిపాల్ సెక్రెటరి దాన కిశోర్, జి.హెచ్.ఎం.సి. కమీషనర్ అమ్రపాలి కాట,హైడ్రా కమీషనర ఏ.వి. రంగనాథన్,హె చ్.ఎం.డి.ఏ. కమీషనర్ సర్ఫారాజ్ అహ్మద్,సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, రాచకొండ పోలీస్ కమీషనర్ జి. సుధీర్‌బాబులతోకల్సి సోమవారం నగర పోలీస్ కమీషనరేట్‌లోని ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా సమన్వయ సమావేశం జరిగింది. ప్రధానంగా ఈ సమన్వయ సమావేశంలో సమస్యలకు తగిన పరిష్కారంపై, దీర్ఘకాలిక ప్రణాళికలపై,ట్రై పోలీస్ కమీషనరేట్లు,జి.హెచ్.ఎం.సి. ఇతర విభాగాల ట్రాఫిక్ కమీషనర్‌తో కూడిన ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసేందుకు తగిన నిర్ణయం తీసుకున్నారు. ఐ.టి. కంపెనీలతో అనుసంధానం చేయడం, ప్రధాన నీటి వనరుల్లో నీటి మట్టాలను పర్యవేక్షించడం,నిర్వహించడం, సాంకేతికను పెంచడం, ఉమ్మడి కమ్యూనికేషన ప్లాట్ ఫారమ్‌పై సంయుక్త వర్క్ షాప్ నిర్వహించడంపై కూడా ప్రత్యేకంగా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులనుంచి చురుకైన,సమిష్టి గా ప్రతిస్పందన ,సరైన ట్రాఫిక్ మళ్ళింపులు,వాతావరణంకు సంబంధించి ప్రజలకు సూచనలు,నోటిఫికేస్లు,ట్రాఫిక్ సలహాలను మరింత త్వరగా ప్రసారం చేయడం, నీట ప్రవాహాన్ని మెరుగుపరచడానికి అవసరమైన ఇంజినీరింగ్ మార్పులువంటి కీలకమైన జంక్షన్‌లవద్ద అవసరమైన తక్షణ చర్యలపై ప్రత్యేకంగా సంబంధిత అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో నగర అదనపు పోలీస్ కమీషనర్ విక్రంసింగ్ మాన్,నగర ట్రాఫిక్ అదనపు సి.పి. పి. విశ్వప్రసాద్,జి.హెచ్.ఎం.సి. జోనల్ కమీషన్లు, హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ ట్రాఫిక్ జోనల్ డి.సి.పి.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 'సబ్బని సాహిత్య వ్యాసములు' ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత డా.సబ్బని లక్ష్మీనారాయణ రచించిన సబ్బని సాహిత్యవ్యాసములు,గ్రంథావిష్కరణ, అంకితోత్సవం రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. డా.కేవీరమణాచారి, బైసాదేవదాసు, డా.ఏనుగు నరసింహారెడ్డి, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, సంకెపల్లి నాగేంద్రశర్మ, డా.సబ్బని లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండారుపల్లి రామచంద్రరావు, డా.లలితవాణి, కోకాభవాని, రఘుశ్రీ(మానస, కార్యదర్శి)లు ఈ కార్యక్రమాన్నిసమన్వయం చేసారు.బైసా దంపతులకు ఈ పుస్తకాన్ని రచయిత అంకితమిచ్చారు.

## కాలనీ సమస్యలపై సర్కిల్-19 డీఎంసీని కలిసిన మధురానగర్ నేతలు

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డీఎంసీ హామీ



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ సంక్షేమ సమితి నేతలు జీహెచ్ఎంసీ సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానాను సోమవారం కలిసారు. ఈ సందర్భంగా వారు కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై ఆమెతో చర్చించారు. ముఖ్యంగా కాలనీలో పారిశుధ్య సమస్య నెలకొందని, డ్రైనేజీ నీరు పొంగి రోడ్లపై పారుతోందని, ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురవుతోందని డీఎంసీకి వివరించారు. దీనికి ఆమె స్పందిస్తూ త్వరలోనే తాను స్వయంగా కాలనీని సందర్శిస్తానని, తప్పకుండా సమస్యలు పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీఎంసీ జకియా సుల్తానాను కలిసిన వారిలో మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, బీ,ఈ బ్లాకుల ఆర్గనైజింగ్ సెక్రటరీలు, డీ బ్లాకు మెంబరు తదితరులున్నారు.

## స్కూల్ బస్ చక్రాల క్రింద పడి విద్యార్థి మృతి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి స్కూల్ బస్ చక్రాల క్రింద పడి మృతి చెందిన ఘటన బోరబండ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు డివిజన్ పరిధిలోని ఓంనగర్ బస్తీలో నివాసం ఉంటున్న చిరంజీవి కుమారుడు శివ చరణ్ (11) స్థానికంగా ఉండే సలోమాన్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు. పాఠశాల నుండి వచ్చిన అనంతరం శివ సైకిల్‌పై రోడ్డుపైకి వచ్చిన క్రమంలో బ్రహ్మశంకర్‌నగర్ వద్ద అటుగా వస్తున్న శ్రీ సాయి చైతన్య స్కూల్‌కు చెందిన బస్ చక్రాల క్రింద పడి శివ చరణ్ అక్కడిఅక్కడే మృతి చెందాడు. ఈ మేరకు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు బోరబండ పోలీసులు విచారణ చేపడుతునట్లు సమాచారం.

## నియోజకవర్గం బస్తి అభివృద్ధికి తన వంతు అన్ని సహకారాలు అందిస్తాను : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : బస్తీ అభివృద్ధి కి తనవంతు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. బేగంపేట డివిజన్ లోని ఎన్బిటి నగర్ పాటిగడ్డ బస్తీ కి నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన శేఖర్ ముదిరాజ్ సోమవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను బస్తీ ప్రజల తో కలిసి వచ్చి వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శేఖర్ ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బస్తీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బేగంపేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు అఖిల్, రఫిక్, ఆరీఫ్, ఇలియాజ్, సిద్దిక్, నసీమా ఫా, శారద, అమ్ములు, షెన్ను తదితరులు ఉన్నారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రాంత అభివృద్ధికి 3500 కోట్లు కేటాయించాలి : అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగర అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో కేటాయించి న 10 వేల కోట్ల లో సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రాంత అభివృద్ధికి 3500 కోట్ల రూపాయలు కేటాయించాలని కోరుతూ లాస్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సోమవారం లేఖ రాయడం జరిగింది.

## సమస్యల పరిష్కారానికి ఎమ్ఎల్ఏను కలసిన అంబేడ్కర్ నగర్ నివాసులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్, వెంకటాపురం డివిజన్ పరిధి అంబెడ్కర్ నగర్ కాలనీ వాసులు కాలనీ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్ ఎల్ ఎ., ను కలిశారు. సోమవారం ఆయన క్యాంపు కార్యాలయం లో కలసి కాలనీ లో నెలకొన్న సమస్యలు వీధి దీపాలు , మురుగునిటీ పారుదల, మంచినీటి సరఫరా లో భాగంగా కనెక్షన్ లు వంటి మౌలిక వసతులు లేక కాలనీ వాసులు ఇబ్బందుకను ఎదురుకుంటున్నారని ఆయనకు వివరించారు. సమస్యలను విన్న ఎమ్ ఎల్. ఎ. మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడివెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, తగిన ఒరేశిపాదనలు రూపొందించి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సినీయర్ బి. ఆర్. ఎస్. నాయకులు, సురేష్ సోను, శ్రీధర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆల్వాల్ సర్కిల్, వెంకటారం జై భవాని ఈవెంట్స్ వారు సోమవారం ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్న అనిల్ కిషోర్ గౌడ్, వారితో పాటు అక్షయ్, శివ ప్రసాద్, సాయికిరణ్, సందీప్, అరవింద్, ప్రవీణ్ కుమార్, వినోద్ లు పాల్గొన్నారు.

# శాఖాహారంతో శరీరం పదిలం

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే శాఖాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం మాసలేదార్ ప్యూర్ వెజ్ రెస్టారెంట్ ను హిమాయత్ నగర్ లో ప్రారంభించి మాట్లాడారు. శాఖాహారం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని.. ఆరోగ్యవంతంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు జైనిక్ , సుమన్, రాకేష్ లు మాట్లాడుతూ.. హైదరాబాదులో మొట్టమొదటి బ్రాంచ్ హిమాయత్ నగర్ లో ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. బెంగళూరు, వైజాగ్, చెన్నై, తదితర ప్రాంతాల్లో బ్రాంచీలు ఉన్నాయని.. వినియోదారులను దృుఎష్టిలో పెట్టుకొని రుచికరమైన శాఖాహారం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ కో పార్టనర్స్ హరీష్, అన్వేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### సీఐటీయూ డిమాండ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో బాలానగర్ రోడ్ లో కార్మికులతో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బ్లాక్ డే సందర్భంగా ప్లే కార్డులు పట్టుకోని నిరసన చేసారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు బిఎన్ సుదర్శన్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ లు పాల్గొని కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మికులను తుంగలోకి తొక్కి, యాజమాన్యాలు దోచుకునే విధంగా చట్టాలను చేస్తూ నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చారు. 29 లేబర్ చట్టాలను రద్దు , చేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల గొంతు కొస్తున్నది అని ప్రశ్నించారు. కార్మికులను యాజమాన్యాలు వారికి నచ్చినప్పుడు కార్మికులను తొలిగించేలా చట్టం చేయడం అంటేనే కేంద్ర బీజేపీ కీ కార్మికుల పై ఉన్న ప్రేమ కనిపిస్తుంది అని అన్నారు. కార్మికుల జీవితాలను చీకట్లో జీవించేలా తెస్తున్న 4 లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని సీఐటీయూ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది. కార్మికులకు కనీస వేతనాలు 26,000రూ ఇవ్వాలని ఎన్నో సంవత్సరాల నుండి కార్మిక వర్గం పోరాటాలు చేస్తున్న పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడతో పోతుంది అని అన్నారు. తప్పకుండా కార్మికులు, ప్రజలు తప్పకుండా కేంద్ర బీజేపీ ప్రభుత్వం కీ బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో అమిత్ , కార్యదర్శి మల్లేశ్, కార్మికులు లక్ష్మి, నవణిత, సుగుణ, సబితా వినోద్ తదితరులు పాల్గొన్నారు

## అత్యుత్తమ ప్రపంచ పరిశోధకుడిగా గీతం ఫార్మసీ అధ్యాపకుడికి గుర్తింపు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీని ప్రపంచంలోని అత్యుత్తమ, పత్రాలను ప్రచురించిన రెండు శాతం పరిశోధకులలో ఒకరిగా స్టాన్ ఫోర్డ్-ఎల్వీర్ (2024) గుర్తించి, దాని రికార్డులలో స్థానం కల్పించింది. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు ఫార్మసీ, ఆరోగ్య పరిరక్షణ రంగంలో డాక్టర్ బప్పాదిత్య చూపిన గణనీయమైన ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి (ఇన్చార్జి వీసీ) ప్రొఫెసర్ వై గౌతమరావు, గీతం-హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, రెసిడెంట్ డైరెక్టర్ డీవీసీఎస్ఆర్ సర్మ తదితరులు డాక్టర్ బప్పాదిత్య ను అభినందించినట్టు తెలియజేశారు. తమ తోటి అధ్యాపకులకు స్ఫూర్తినిచ్చేలా సాగిన ఆయన ప్రస్తానం, అంకితభావం, అద్భుత పనితీరును వారు బహుదా ప్రశంసించారన్నారు. విజయం డాక్టర్ బప్పాదిత్య కెరీర్ లో ఒక మైలురాయిగా మాత్రమే కాకుండా ఆరోగ్య సంరక్షణను అభివృఎద్ధి చేయడంలో ఆయన పరిశోధన ప్రపంచ ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని డాక్టర్ శివకుమార్ అభిప్రాయపడ్డారు.

## సందేశాత్మకంగా 'సత్యహరిశ్చంద్ర' పద్యనాటకం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ :తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,సంగీత నాటక అకాడమీ వారి సౌజన్యంతో శ్రీపూర్ణేశ్వర నాట్య మండలి ఆధ్వర్యంలో సత్యహరిశ్చంద్ర పౌరాణిక పద్యనాటకం ను ప్రదర్శించారు. భారత్ వికాస్‌పరిషత్(కూకట్‌పల్లి) లో ఈ ప్రదర్శన ఆద్యంతం సమ్మోహనంగా సాగింది. ప్రేక్షకులను ఆకట్టుకుంది.జీ.సుదర్శన్, కే.శివప్రసాద్(హరిశ్చంద్రుడు), బి. నారాయణస్వామి(నక్షత్రకుడు),ఎస్.వీరమణి(చంద్రమతి),డి.జయరాం(కాలకౌసికుడు) చక్కటి అభినయంతో ప్రేక్షకులను రంజింపచేసారు.మంచి పద్యనాటకం చూసామనే సంతృప్తి ప్రేక్షకులు వ్యక్తం చేసారు.పొత్తూరు వెంకటసుబ్బారావు, మొవ్వ దేవనాథసూచి,కటారి సత్యనారాయణ, ,తోటసత్యనారాయణలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కే.శివప్రసాద్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.సత్యహరిశ్చంద్ర పద్యనాటకం సందేశాత్మకంగా ఉందని అతిథులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పారిశుద్ధ్య సిబ్బంది కుటుంబాలను ఆదుకోవాలి



### ప్రజావాణిలో డీసీని కోరిన సీఐటియు శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ

చందానగర్,మేజర్ న్యూస్ : వయస్సు పైబడిన రీత్యా పదవి విరమణ పొందిన పారిశుద్ధ్య సిబ్బంది స్థానంలో వారి కుటుంబాలకే అవకాశం ఇవ్వాలని శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృాఎష్ణ కోరారు..ఈ సందర్భంగా సోమవారం చందానగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీసీకి సీఐటియు శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృాఎష్ణ వినతి పత్రం అందజేశారు.కరోనా వంటి విపత్కరపరిస్థితుల్లో తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహించారని కొంగరి కృాఎష్ణ వినతి తెలిపారు.పారిశుద్ధ్య సిబ్బంది రిటైర్మెంట్ అయిన తర్వాత పరిస్థితి అధ్వానంగా తయారయిందని కనీసం పెన్షన్స్ సౌకర్యం కూడా లేదని అన్నారు.కాగా పదవి విరమణ పొందిన పారిశుద్ధ్య సిబ్బంది స్థానంలో ఉద్యోగం వారి కుటుంబ సభ్యులకే ఉద్యోగ అవకాశం కల్పించాలని కొంగరి కృాఎష్ణ డీసీ కి ఇచ్చిన వినతిలో కోరారు.

## స్వయం ఉపాధికి యువత ముందుకు రావడం హర్షించ దగ్గ విషయం

### మాగంటి గోపీనాథ్



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్.తమ తమ అభిరుచుల మేరకు యవత వ్యాపారాలు ప్రారభిస్తు స్వయం ఉపాధికి ముందుకు రావడం ఎంతో హర్షించ దగ్గ విషయం అని గ్రేటర్ హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్ష్యులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని పీఆర్‌నగర్‌కు చెందిన ఇద్దరు యువకులు మహ్మద్ మతినుద్దీన్ మరియు మంజిత్ కుమార్ ఆద్వర్యంలో నెక్సెస్ సానిటేషన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుపై ఎర్రగడ్డలో ఏర్పాటు చేసిన షోరూమును సోమవారం మాగంటి గోపీనాథ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత మార్కెటుకు అనుగుణంగా ఆలోచన చేసి పరిసరాల బస్తీలు, కాలనీల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎర్రగడ్డలో ప్రారంభించడం భాగుందని తెలుపుతూ మతినుద్దీన్, మంజిత్ కుమార్‌ను అభినంధించారు. ఈ మేరకు నిర్వహాకులు మాగంటి గోపీనాథ్‌ను ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి ,పార్టీ హెచ్ఎఫ్‌నగర్ ఫేజ్ 2 బస్తీ అధ్యక్ష్యులు ఘని, నేతలు జావిద్, చోటు, షరీఫ్ ,అహ్మద్, యువకుల కుటుంబ సభ్యులు యండి. మొహినుద్దీన్, అఖిల్, ఖాజా హుస్సైన్, యండి.అఫీజ్, నితేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జీడి చరణ్ జిత్ గౌడ్ జన్మదిన వేడుక



మౌలాలి,మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జీడి.చరణ్ జిత్ గౌడ్ తన జన్మదిన వేడుకను పార్టీ శ్రేణుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అనుచరులు, మిత్రులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాత మల్కాజిగిరిలోని తన నివాసానికి వెళ్ల గజమాల, శాలువాతో ఘనంగా సన్మానించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారందరూ ఎంతో అభిమానంతో తెచ్చిన కేక్ లను ఆయన కట్ చేసి,వారికి తినిపించి తన పుట్టినరోజు వేడుకను అట్టహాసంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన, మౌలాలికి విచ్చేసిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి ఆయనకు కేక్ తినిపించి, శాలువాతో సన్మానించి బర్త్ డే గ్రీటింగ్స్ తెలియజేశారు. ఈ సందర్భంగా చరణ్ జిత్ గౌడ్ మాట్లాడు తూ.. తనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులకు కృాతజ్ఞతలు తెలిపారు



# ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి

- భగత్ సింగ్ 117వ జయంతి గోడ పత్రిక ఆవిష్కరణ
- జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్, ఏఐవైఎఫ్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 28న భగత్ సింగ్ 117వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్ డిమాండ్ చేశారు. సోమవారం ఏవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి కి సంబంధించిన గోడ పత్రికను హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో ఆవిష్కరించారు.భగత్ సింగ్ కు పూల దండ కాదు, భగత్ సింగ్ ను చదువుదాం అంటూ గోడపత్రిక రూపొందించామన్నారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్ మాట్లాడుతూ,భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన బాధ్యత పాలకులదేనని ఉద్ఘాటించారు. భగత్ సింగ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా..నేటి కాలంలోనైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే, దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్య అనంతరం కుల, మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడన్నారు. మతోన్మాద ముక్త భారతం సాదించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యాచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. అదే విధంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర లు మాట్లాడుతూ సామాజిక, న్యాయం, లౌకిక వాదన పరిరక్షణ, శాస్త్రీయ సోషలిజం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి స్థాపన కోసం, అశ్లీల సాహిత్యం, అశ్లీల సినిమాల నిషేధం కోసం, దేశాన్ని చీల్చడానికి కుట్రలు చేసే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా, దేశ ఐక్యత, సమైక్యత కోసం ఏఐఎస్ఎఫ్ కృషిచేస్తున్నదన్నారు. భగత్ సింగ్ 117వ జయంతి ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా క్రీడోత్సవాలు,వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు, సదస్సులు,ర్యాలీలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ లింగం రవి, నానబాల రామకృష్ణ, యుగంధర్, సత్య ప్రసాద్ ,శ్రీమాన్,బిజ్జ శ్రీనివాసులు, రాష్ట్ర సమితి సభ్యులు శ్రీను,మహమూద్, మాజీద్,మొగిలి లక్ష్మణ్ ,సూర్య,మానస్ కుమార్, శేఖర్ ,ఆంజనేయులు ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఫుడ్ సేఫ్టీ దాడులు జరిపి .... దాచడం ఎందుకు

- ఫుడ్ సేఫ్టీ అధికారుల పనితీరుపై ప్రజల నిట్టూర్పు
- దాడుల వివరాలు బహిరంగపరిస్తేనే తప్పులు పునరావృతం కావు
- జిహెచ్ఎంసి కమిషనర్ ఫుడ్ సేఫ్టీ అధికారులను గైడ్ చేయాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వినియోగదారుల ఫిర్యాదుల మేరకు హోటళ్లు, రెస్టారెంట్లపై దాడులు జరుపుతున్న ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, వివరాలను మాత్రం రహస్యముగా ఉంచుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల హిమాయత్ నగర్,కాచిగూడ, కోఠి పరిధిలో ఫుడ్ ఇన్స్పెక్టర్లు కస్టమర్ల ఫిర్యాదు మేరకు దాడులు చేశారు. ఆయా హోటల్లో బిర్యానీలో బొద్దింక, పాచిపోయిన గులాబ్ జాములు,కేక్ లు తదితరాలను గుర్తించారు.కానీ ఆయా విషయాలను బయటకు పొక్కకుండా, మీడియాకు తెలియకుండా జాగ్రత్త పడుతున్నారు. దీంతో హోటల్ల యజమానులు తమ వ్యాపార రివ్యుటేషన్ కు ఏమాత్రం హాని జరగలేదు కనుక ,యధారాజా తదా ప్రభు అన్నట్లుగా వ్యాపారాలను పునః ప్రారంభిస్తున్నారు. ఈ విషయాలపై విలేకరులు ఫుడ్ ఇన్స్పెక్టర్లకు ఫోన్ చేసి జరిగిన ఘటనల పైన ప్రశ్నిస్తే... తమ పై అధికారులు దాడుల విషయాలను గోప్యంగా ఉంచాలని చెప్పినట్లుగా సమాధానం ఇస్తున్నారు. కొన్నిసార్లు ఫిర్యాదు చేద్దామన్న ఫోన్లు ఎత్తరు. ముఖ్యంగా హిమాయత్ నగర్ ప్రాంత ఫుడ్ సేఫ్టీ అధికారి పనితీరు నిర్లక్ష్యంగా ఉన్నట్లు పలువురు సామాజిక కార్యకర్తలు వెల్లడిస్తున్నారు. కనుక ఈ రహస్య దాడుల ద్వారా సమాజానికి, ప్రజలకు చేకూరే లాభం శూన్యం అవుతుంది. పైగా ఇరువురి మధ్య రహస్య లావాదేవీలు జరిగినట్లుగా ప్రజలు భావించే అవకాశాలున్నాయి. ఈ ఫుడ్ సేఫ్టీ అధికారుల రహస్య దాడులపై జిహెచ్ కమిషనర్ సమగ్ర రివ్యూ జరిపాలని తెలిపారు. హోటల్లు, ఇతర సముదాయాలపై దాడులు జరిపినప్పుడు సమాచారాన్ని మీడియా, ఇతర ప్రతినిధులకు తెలిపే విధంగా ఆదేశాలు ఇవ్వాలని పలువురు



విజ్ఞప్తి చేశారు. 1) మల్లేష్ , సామాజిక కార్యకర్త, హిమాయత్ నగర్ : ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటల్లు, రెస్టారెంట్లు, బేకరీలపై దాడులు జరిపినప్పుడు విషయాలను బహిర్గతం చేయాలి. పత్రికలు, టీవీలలో వచ్చినప్పుడే మిగిలిన వ్యాపారులు జాగ్రత్తలు వహిస్తారు. అప్పుడే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడకుండా ఉంటుంది. దాడులు జరిపి సమాచారాన్ని రహస్యంగా ఉంచితే తాము ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగినట్లుగా భావించాల్సి ఉంటుంది. కనుక మిగిలిన డిపార్ట్మెంట్ల మాదిరిగానే వీరు కూడా తమ పనితీరును బహిరంగపరచాలి. ఆయా ప్రాంత ఫుడ్ సేఫ్టీ అధికారుల నెంబర్లు హోటల్లో బోర్డులపై రాసి ఉంచేలా కమిషనర్ చర్యలు తీసుకోవాలి. హిమాయత్ నగర్ ప్రాంత ఫుడ్ సేఫ్టీ అధికారి ఫోన్ చేసిన ఎత్తరు, సమాధానం ఇవ్వరు.

# ప్రజాపాలన అంటే పేదల ఇండ్లు కూల్చడమా? : వడ్డేపల్లి రాజేశ్వరరావు

## నల్లచెరువులో కూల్చిన బాధితులను పరామర్శించిన ఎంపీ ఈటల, వడ్డేపల్లి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నల్ల చెరువు లో హైడ్రా కూల్చివేతలు సందర్భంగా సంఘటన స్థలానికి స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ప్రజలను కాపాడే విధంగా ఉండాలని ప్రజా వ్యతిరేక విధానాలతో వారిని ఇబ్బంది పెట్టొద్దని ఆరోపించారు. తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండీ ఇక్కడికు వలసవచ్చి వడ్డీలకు రుణాలు తెచ్చుకొని చిన్న చిన్న వ్యాపారాలను చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మధ్యతరగతి ప్రజలను కనీస సమయం కూడ ఇవ్వకుండా ఎలాంటి నోటీస్ ఇవ్వకుండ వారికి సంబంధించినటువంటి విలువైన సామాగ్రిని ధ్వంసం చేశారని మండిపడ్డారు. వారికి భవిష్యత్తు లేకుండా చేసినటువంటి చర్య చాలా దుర్మార్గమన్నారు. అదేవిధంగా సంపన్నులు కబ్జా చేసినటువంటి చెరువులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పొట్టకుటి కోసం పది మందికి ఉపాధి కల్పిస్తూ ఆశ్రయమిస్తున్నటువంటి వారిపై ఇలాంటి అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగా నీకు వారి గోస తలుగుతుందని తెలియజేశారు. బాధితులకు అండగా ఉంటామని వారికి కంపెన్సేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగేదాకా పోరాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్శనపల్లి సూర్యారావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, స్థానిక నాయకులు శ్రీనివాస్ గౌడ్, అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్, శంకర్ రెడ్డి, చంద్రప్రకష్ రెడ్డి నల్ల చెరువు పట్టదారులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను తన అధికారిక నివాసంలో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలిసి ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలిపి, శాలువతో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం యోగి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర నుంచి తమ రాష్ట్ర సందర్శనకు విచ్చేసిన జిహెచ్ఎంసి మేయర్ కార్పొరేటర్ లందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబిదారిగా వ్యవహరించాలని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రగతి పనులు చేపడుతూ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కార్పొరేటర్ సుజాత నాయక్ సోమాజిగూడ కార్పొరేటర్ సంగీతా యాదవ్ ఇతర డివిజన్ల మహిళా కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# షిల్లాంగ్ మేఘాలలో డిప్యూటీ మేయర్ పర్యటన

## అక్కడ గ్రామస్తులు వారు అనుసరిస్తున్న పరిశుభ్రత అడిగి తెలుసుకున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): శిలాంగ్, మేఘాలయలోని అధ్యయన పర్యటనలో భాగంగా, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలతా శోభన్ మరియు ఇతర కార్పొరేటర్లు ఈ రోజు మావ్లిన్నాంగ్ గ్రామాన్ని సందర్శించారు. వారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి గ్రామస్థులు అనుసరిస్తున్న విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారు మాట్లాడుతూ, మావ్లిన్నాంగ్ గ్రామం ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన గ్రామంగా గుర్తింపొందిన విధానాలను అభినందించారు. గ్రామస్థుల సహకారంతోనే గ్రామ పరిశుభ్రత సాధ్యమైందని, ఈ విధానాలు మన నగరాల్లో కూడా అమలుచేస్తే స్వచ్ఛతలో పురోగతి సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ పర్యటన అనుభవాలు హైదరాబాద్ నగరాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి ఉపయోగపడతాయని కార్పొరేటర్లు తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్..ఓ వృాఎద్దుడు గత నాలుగు రోజులుగా అకలితో ప్రాణాలతో కోట్టు మీట్టాడుతుండంతో స్థానికుల చోరవతో వృా ఎద్ధాశ్రమానికి తరలించిన సంఘటన కుషాయిగూడ లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓ వృాఎద్దున్ని తన నలుగురు కుమారులు బస్ స్టాప్ లో గత నాలుగు రోజుల క్రితం వదిలివెళ్లారు. దీంతో అవృాఎద్దుడు నిళ్లు,తిండి లేక ఆరోగ్యం పూర్తిగా క్షీణించటంతో స్థానిక నాయకులు,కుషాయిగూడ వెల్పేర్ అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి పనగట్ల చక్రపాణిగౌడ్,అసోసియేషన్ ప్రతినిధులు చల్లావెంకటేష్,రాజు ముదిరాజ్,దయానంద్,స్థానికులు వీరబాబు,ప్రకాష్,మన స్నేహం పౌండేషన్ సభ్యులు రేగిళ్ల సతీష్ రెడ్డి,కావేరి,సిరి లు సెకండ్ ఛాన్స్ ఆర్గనైజేషన్ సంస్థకు సమాచారం అందించి అ వృాఎద్దున్ని వారికి అప్పగించారు.

## రోడ్డు డివైడర్ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాదం పూర్తి చేయాలి : ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ కమాన్ నుండి రూ. 1 కోటి రూపాయల అంచనావ్యయంతో చేపట్టబోయే రోడ్డు డివైడర్ ( విభాగిని) ఏర్పాటు కై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పెరుగుతున్న ట్రాఫిక్ దృాఎష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేసేందుకు వీలుగా రోడ్డు మధ్యలో డివైడర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి స్థాయిలోకి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా డివైడర్ ను నిర్మించాలని, డివైడర్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిచాలని సూచించారు. వివేకానంద నగర్ కాలనీ లో ట్రాఫిక్ రద్దీ దృాఎష్ట్యా ,ట్రాఫిక్ ను నియంత్రించడానికి రోడ్డు డివైడర్ ఎంతగానో తోడ్పడుతుంది అని అన్నారు. ప్రజలకు, విద్యార్థులకు,ఉద్యోగులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని అన్నారు.వారి ని దృాఎష్టి లో పెట్టుకొని డివైడర్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ గోవర్ధన్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, దేవినేని ప్రసాద్ ,రామచందర్, వురెందర్ రెడ్డి, ప్రసాద్, జలందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం పది లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలి

### కేవీపీఎస్ కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్



మియాపూర్,మేజర్ న్యూస్ : కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం పది లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలని కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మస్కు ప్రకాష్ కారత్ అన్నారు.సోమవారం చందానగర్ పీజేఆర్ పార్కులో కేవీపీఎస్ విస్తృాఎత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మస్కు ప్రకాష్ కరత్ మాట్లాడుతూ కేవీపీఎస్ ఈ సమాజంలో జరుగుతున్న కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు.కేవీపీఎస్ పోరాట ఫలితంగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం స్మశాన వాటికల జీవో వచ్చిందన్నారు. ఈ రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయాలి డిమాండ్ చేశారు. కులాంతర వివాహాల చట్టం తీసుకురావాలని అన్నారు. ఈ రాష్ట్రంలో అనేక రకాలుగా కులం దురహంకార హత్యలు దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల దూరహంకర దాడులు జరువుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కులాంతర వివాహాలు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం రక్షణ కల్పించాలని దానికి ఒక చట్టం చేయాలని అన్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా సత్యం, ప్రధాన కార్యదర్శిగా ఎం. శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా డా.రాజు. సి.రాజు, సహాయ కార్యదర్శిగా ఎం.శ్రీని వాస్, నరేష్, కమిటీ సభ్యులుగా శాంతయ్య, సునీత, నరసింహ, నరేష్, స్వామి, వెంకటేశులను నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ యాదయ్య ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు కొంగరి కృాఎష్ణ, సునీత ,శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సతీష్ కత్తులకు అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అమెరికా అధ్యక్ష కార్యాలయం నుంచి ప్రెసిడెంట్స్ లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డును తొలిసారిగా ప్రఖ్యాత క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ సతీష్ కత్తుల అనే తెలుగువాడికి దక్కింది. ఆదివారం రాత్ర వాషింగ్టన్లో లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డును అమెరికా అధ్యక్షులు ప్రెసిడెంట్ జో బెడెన్ జూనియర్ పేరుతో సర్టిఫికెట్ను, ప్రతిష్టాత్మకమైన గోల్డ్మెడల్ను వాషింగ్టన్ సెనెట్ బిల్డింగ్లో సెనెటర్ జోయ్ మంచిన్ డాక్టర్ సతీష్ కత్తులకు అందించారు. యూఎస్ ఇండియా ఎస్ఎంఇ అధ్యక్షులు ఎలీషా వులివార్తి అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్టైం అఛీవ్మెంట్ అవార్డుకు డాక్టర్ సతీష్ కత్తుల పేరును ప్రతిపాదించారు. ఆమెరికాను ఆరోగ్యవంతమైన దేశంగా మలిచే బృాఎహత్తర కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కత్తుల క్యాన్సర్ వైద్యనివుణులుగా స్వచ్ఛందంగా సేవలందిస్తున్నం దుకు ఈ అవార్డుకు ఎంపిక చేసి బహుకరించారు. డాక్టర్ సతీష్ కత్తుల తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు. 29 సంవత్సరాలుగా ఆయన అమెరికాలో సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ ( ఆపి)కి అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా ప్రెసిడెంట్స్ లెఫ్ టెమ్ అచీవ్మెంట్ అవార్డును తాను అందుకోవడం చాలాసంతోషంగా వుందన్నారు. తెలుగువారు ప్రపంచంలో ఎవ్వరికీ తీసిపోరని, ముఖ్యంగా వైద్యరంగంలో భారతదేశంలో ప్రపంచస్థాయి వైద్యనివుణులు ఎందరో వున్నారని, ఈ అవార్డు తెలుగుజాతి వైద్యనెవుణ్యానికి అంకితం చేస్తున్నానని అన్నారు.

## లార్జెస్ట్ డిస్ప్లే ఆఫ్ క్రోంచెట్ స్క్వేర్స్‌గా గిన్నిస్ రికార్డు

### గిన్నిస్ బుక్ అఫ్ రికార్డులో చోటు సంపాదించుకున్న గాదిరాజు సునంద





నిజాంపేట్ మేజర్ న్యూస్ : హైదరబాద్ బాచుపల్లికి పట్టణానికి చెందిన గాదిరాజు సునంద ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నానికి చెందిన మహిళా మనోవికాస్ క్రాఫ్ట్స్ అండ్ క్రియేషన్స్ ఆధ్వరంలో ఏటా నిర్వహించే క్రొచెట్స్ తయారీలో గిన్నిస్ బుక్ అఫ్ రికార్డులో చోటు సంపాదించుకున్నారు. గతేడాది ఈ సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ నుంచి ఈ సంవత్సరం ఆగష్టు వరకు మొత్తం 450 మంది అన్ని వయసుల చిన్నారులు, యువతులు, మహిళలు, వృాఎద్ధులతో కలిసి అతి తక్కువ సమయంలో 58,112 క్రోచెట్ స్క్వేర్స్ మహిళలు ధరించే నూలు వస్త్రంను తయారు చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృాఎష్టించారు. సోమవారం నగరంలో వెంకోజీపాలెం చందన మోహనరావు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 58,112 క్రోచెట్ స్క్వేర్సన్ను ప్రదర్శించారు. వాటిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లండన్ ప్రతినిధి స్వప్నిల్ డంగారికర్ పరిశీలించి 'లార్జెస్ట్ డిస్ప్లే ఆఫ్ క్రోంచెట్ స్క్వేర్స్ 'గా గిన్నిస్ రికార్డును ధృాఎవీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిన్నిస్ రికార్డు కోసం సాధారణంగా 20 వేల క్రోచెట్ స్క్వేర్స్ తయారు చేయాల్సి ఉండగా 58,112 తయారు చేసి, అతిపెద్ద ప్రదర్శనను ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారని మహిళా మనో వికాస్ బృాఎందాన్ని ఆయన ప్రశంసించారు. వీటిని స్వెట్టర్స్, షాల్స్ తయారు చేసి నిరుపేదలు, ఆనాథలకు ఉచితంగా పంపిణీ చేస్తారు. అనంతరం గాదిరాజు సునంద మాట్లాడుతూ తనకు వ్యక్తిగతంగా 2వ సారి గిన్నిస్ వరల్డ్ రికార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## గోరక్షణ-భూ రక్షణ-పర్యావరణ రక్షణకోసం గోరక్ష మహా పాదయాత్ర

### బాలకృష్ణ గురుస్వామి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గోరక్షణ-భూ రక్షణ-పర్యావరణ రక్షణకోసం గోరక్ష మహా పాదయాత్రను తలపెట్టినట్లు అఖిల భారత గో సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలకృష్ణ గురుస్వామి పేర్కొన్నారు. బషీర్‌బాగ్‌లోని అమ్మవారి దేవాలయంలో ప్రత్యేకంగా ఆయన పూలు నిర్వహించి,పుంగనూరు ఆవుతోకల్సి హిమాయత్‌నగర్‌లోని టి.టి.డి. ఆలయంవరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు తలపెట్టిన ఈ మహా పాదయాత్రను ఈనెల 27వ తేదినుంచి జమ్ము కాశ్మీర్‌లోని శ్రీశంకరాచార్య ఆలయంలో హోమంతో ప్రారంభం కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. 14 రాష్ట్రాల మీదుగా ఆరు నెలలపాటు 4,900 కి.మీ. పాదయాత్ర కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.గోవుతోపాటు పాదయాత్ర నిర్వహించి,గోవుల రక్షణ,పర్యావరణానికి కలిగే లాభాలను వివరిస్తూ,ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు. కేంద్ర ప్రభతువ గోవును జాతియ ప్రాణిగా ప్రకటిస్తే,గోహత్యలు ఆగిపోతాయని,కేంద్రంపై వత్తిడి తీసుకువస్తామన్నారు. లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్ ప్రసంగిస్తూ దేశంలో గో హత్యలు పెరిగిపోవడం ఎంతో బాధకరమని,పాలకులు గోరక్షణకోసం కఠిన చట్టాలు అమలు చేయాలన్నారు. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటిస్తే,దేశం పాడి పంటలతో అభివృద్ధి చెందుతుందన్నారు.



మౌలాలి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్, గాంధీ నగర్ ల లోని గణపతి మండపాలను ఆదివారం రాత్ర తెలంగాణా రాష్ట్ర ఎంబీసీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ నేత నందికంటి శ్రీధర్ దర్శించుకున్నారు. స్వామి వారి ప్రత్యేక పూజకు హజరైన ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు భాగ్యానంద్ రావు, వంశీ ముదిరాజ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్ లను ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.





కాప్రా,మేజర్ న్యూస్..జిహెచ్ ఎంసి కార్పొరేటర్ల స్టడీ టూర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీయోగి అధిత్యనాధ్ ను మీర్పేట్ హెచ్ బి కాలనీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్పొరేటర్లు లక్నో నగర మున్సిపల్ కమీషనర్ తో కలిసి నగరంలో చేపట్టిన పలు అభివృాఎద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు అమలు తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర జిహెచ్ ఎంసీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు...
# యుపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం

## - గున్నాల సునీత శేఖర్ యాదవ్, మౌలాలి కార్పొరేటర్





మౌలాలి, మేజర్ న్యూస్: మహిళల భద్రత కోసం యుపీ ప్రభుత్వం తీసుకుంటున్న ముందస్తు చర్యలు నిజంగా అభినందనీయమని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. లక్నో లో పర్యటనలో భాగంగా అక్కడి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్, కమిషనర్, ఇతర అధికారులు గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్లకు ఆత్మీయ స్వాగతం పలికి, పూలబొకే,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సన్మాన గ్రహీత, మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. లక్నో నగర పరిధిలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిఘా వ్యవస్థను చూసి సంతసిస్తూ, అక్కడి ప్రభుత్వాన్ని, పోలీసు అధికారుల పనితీరును ప్రత్యేకంగా అభినందించించారు. మహిళల భద్రత కోసం, వారు ఇంటి నుంచి బయటికి వెళ్లినప్పటి నుంచి ఎక్కడెక్కడ తిరిగినా ఆకతాయిలు కానీ, దుండగులు కానీ మహిళలపై ఆఘాయిత్యాలు, లైంగిక దాడి వంటి ఘటనలకు పాల్పడకుండా ఎక్కడికక్క డ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం నిఘా వ్యవస్థ పర్యవేక్షణ, సీసీ కెమెరాల పని తీరు చాలా బాగుందని ఆమె కొనియాడారు. ఒక మహిళ బస్సు ఎక్కితే, ఆమె కూర్చున్న సీటు వెనకాల ఉన్న అగంతకుల కదలికలను పర్యవేక్షించడానికి బస్సులలో సీసీ కెమెరాలు అమర్చడం చూశామని నిజంగా ఇది అద్భుతమని ఆమె ప్రశంసించారు. ముఖ్యమంత్రి యోగి ఉత్తర్రపదేశ్ ను అభివృాఎద్ధి చేస్తున్న తీరును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కార్పొరేటర్ సూచించారు.

## తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా కె. జమలయ్య, ప్రధాన కార్యదర్శిగా బి. వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : 2024 సెప్టెంబర్ 22 కొత్తగూడెం పట్టణంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మహాసభలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా కె. జమలయ్య, ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం, గౌరవ సలహాదారునిగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, గౌరవ అధ్యక్షులుగా ఏఐటీయూసీ జాతీయ నాయకులూ వి.ఎస్.బోస్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎండి. ఇమ్రాన్, ఉపాధ్యక్షులుగా ఎండి. ఒమర్ ఖాన్, ఏ. బిక్షపతి యాదవ్, ఉప ప్రధాన కార్యదర్శిగా మోహన్ రావు, సహాయ కార్యదర్శులుగా బత్తుల సత్యనారాయణ, బి. తిరుమలేష్ గౌడ్, జి. వెంకటేష్, సిహెచ్. జంగయ్య, టి. రాములు, కె. చందు యాదవ్, బి. రాజు గౌడ్, పి. నర్సిరెడ్డి, కోశాధికారిగా ఎస్. అశోక్ తోపాటు 30 మంది రాష్ట్ర సమితి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బి. వెంకటేశం వెల్లడించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... రవాణారంగం ఎదుర్కుంటున్న సమస్యలపై ఈ మహాసభలో చేర్చించమని అన్నారు. ముఖ్యంగా రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం వంటి ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని ఈ మహాసభ డిమాండ్ చేసిందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్ల జారీ, ఆటో, క్యాబ్ మీటర్ చార్జీల పెంపు, మహా లక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవడం వంటి డిమాండ్లపై చేర్చించి, పలు తీర్మానాలను ప్రవేశ పెట్టిందని, సమస్యల పరిష్కారానికి భవిషత్తు ఉద్యమ కార్యాచరణను ఈ మహాసభ రూపొందించిందని బి. వెంకటేశం తెలిపారు. అనంతరం ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, ఇతర నేతలు యూనియన్ నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బి. వెంకటేశం కు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ స్మశానవాటికలో పిచ్చి చెట్లు తొలగించాలి



మౌలాలి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ కాలనీలోని ఎస్సీ స్మశానవాటికలో ఏపుగా పెరిగిన పిచ్చి చెట్లు తొలగించి,ఎటువంటి చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం భారతమాతా భజన మందిరం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మొఘులయ్య, భిక్షపతి, లక్ష్మణ్ తదితరులు ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఈ శ్మశాన వాటిక అభివృాఎద్ధి, పరిశుభ్రత గురించి చాలా కాలంగా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. దీంతో పిచ్చి మొక్కలు, ముళ్ళ చెట్లు బాగా పెరిగాయని, లోపలికి వెళ్ళే దారి కూడా లేకుండా పోయిందని ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, మౌలాలి డివిజన్ ఏఈ మధురిమతో ఫోన్ లో మాట్లాడారు. ఈ స్మశాన వాటికలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను సిబ్బంది చేత తొలగించి, పరిశుభ్రం చేయించాలని ఆదేశించారు.



# ఎన్‌సిసి క్యాడెట్లకు సిపిఆర్‌పై అవగాహన

హైదరాబాద్/ మేజర్ న్యూస్: అకస్మాత్తు గా ఎవరైనా గుండె నెప్పితో స్పృహ తప్పి పోతే వారిని తిరిగి సాధారణ స్థితికి తీసుకు రావడానికి, వైద్య పరమైన కొన్ని చిట్కాల పై నేటి సమాజం అవగాహన కలిగి ఉండాలని ఎన్.సి.సి ఇన్ స్ట్రక్టర్. సరోజ్ బాలతాకూర్ గుర్తు చేశారు. తెలంగాణ 1, ఎన్.సి. సి బాలికల (సికిం ద్రా బాద్) కు కార్పొరేట్ వైద్యులు ఇదే అంశం పై క్యాడేట్ లకు గుండె నెప్పితో పడిపోయిన వ్యక్తుల ను సి. పి. ఆర్ ద్వారా ఎలా కాపాడ గలమో డెమో ద్వారా వివరించారు. కార్యక్రమం లో వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ లో బిజెపి నాయకులు జోరుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. బూత్ నెంబర్ 5,6, 29లలో జరుగుతున్న నమోదు కార్యక్రమాన్ని ఖైరతాబాద్ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రరెడ్డి పరిశీ లించారు. బిజెపిలో ప్రతి ఒక్కరు కార్యకర్తగా చేరాలని కోరారు. పార్టీ సభ్యత్వాన్ని తీసుకొని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు మల్లేష్, నగర ఉపాధ్యక్షులు పందిళ్ళ ప్రసాద్, నర్సింగ్ గౌడ్, నాగేందర్ ,సుధాకర్, నవీన్, రాజు గౌడ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక, అపరిష్కృత సమస్యలు పరిష్కరించండి

### అఖిల భారత బ్యాంక్ ఆఫ్ బరోడా విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తమ న్యాయమైన, దీర్ఘకాలిక, అపరిష్కృాఎత సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత బ్యాంక్ ఆఫ్ బరోడా విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా హైదరాబాద్, హిమాయత్ నగర్, బ్యాంకు అఫ్ బరోడా, హైదరాబాద్ జోనల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, జోనల్ జనరల్ మేనేజర్ రితేష్ కుమార్ ను కలిసి తమ ఆందోళనపై విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.జానకిరామ్ మాట్లాడుతూ బ్యాంకు అఫ్ బరోడా విశ్రాంత ఉద్యోగులు చాలాకాలంగా అనేక సమస్యలు ఎదురుకుంటున్నారని, సమస్యలను పరిష్కరించకుండా బ్యాంకు యాజమాన్యం విశ్రాంత ఉద్యోగులపై ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. బ్యాంకు పెన్షనర్ల సంక్షేమం కోసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పెన్షన్ సవరణ వెంటనే జరిపి, ఆరోగ్యబీమా పై ప్రీమియం తగ్గించి, జి.యస్.టి. ఎత్తివేయాలని అయన డిమాండ్ చేసారు. ఈ ధర్నా లో సంఘం నేతలు పి.రఘురామిరెడ్డి, డి.సుచిత్ర, జ్ఞానేశ్వర్, టి.హనుమంతరావు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మూడురోజుల ప్రిడిక్టివ్ హోమియోపతీ సెమినార్ నిర్వహణ





జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: గత మూడు రోజులు గా ప్రిడిక్టివ్ హోమియోపతీ ముంబై నేపథ్యం లో ప్రిడిక్టివ్ హోమియోపతీ సెమినార్ మొడ్యుల్ – 1 , జీపీ బిర్లా సైన్స్ సెంటర్ లో నిర్వహించారు. ఈ సెమినార్ లో డా.అంబరీష్ విజయకర్, డా. వినయ్ మిశ్రా, డా. అనుపమ్ యాదవ్, డా. నేహ బంగ స్పీకర్లు గా వ్యవహరించారు. ఈ సిఎంఇ కి అడిషనల్ డైరెక్టర్ ఆయుష్ , తెలంగాణ ప్రొఫెసర్ డా. ఎన్ లింగ రాజు ప్రారంభోత్సవం చేశారు. ప్రొఫెసర్ డా.మర్రి రాం రెడ్డి, హోమియోపతీ డాక్టర్లు యుజి, పి జి విద్యార్థులు ఇంటర్నీస్ ఉత్సాహంగా పాల్గొన్నారు. గాయిత్రిస్ హోమియోపతి అధినేత డా.ఆర్వి గాయిత్రి దేవి మాట్లాడుతూ వారి గురువు గారైన డా. ప్రాఫుల్ విజయాకర్ ల్ 48 సంవత్సరాల బోధన అనుభవాలు సర్వ వ్యాప్తి చెందాలని ఆకాంక్షించారు. హోమియోపతీ ప్రాక్టీసు కి ఇది ఎంతో దోహద పడుతుంది అని పేర్కొన్నారు

# బీజేవైఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- రక్తదాతలకు ఎంపి చేతుల మీదుగా సన్మానం, సర్టిఫికెట్స్ ప్రదానం
- యువత సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలి : ఎంపీ ఈటల రాజేందర్



మౌలాలి, మేజర్ న్యూస్: అన్ని దానాలలో కెల్లా రక్తదానం మిన్న, యువత ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు పట్ల మరింత ఉత్సాహం,ఆసక్తిని పెంచుకోని చురుకుగా పాల్గొనాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజు పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశ వ్యాప్తం గా 'సేవ మహాయజ్ఞం' కార్యక్రమం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా సోమవారం బీజేవైఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినాయక్ నగర్ డివిజన్ లోని ఎస్ఎస్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వారిని శాలువాలతో సత్కరించి, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ తరుచుగా రక్తదానం చేస్తుండాలని, తద్వారా మీ శరీరంలో కొత్త రక్తం చేరి ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. అంతే కాకుండా మీరు చేసే రక్తదానం వల్ల ఎక్కడో ఒక చోట ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అది ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామ చంద్ర రావు, వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, వాసంశెట్టి శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, బిజెపి మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ డిఎన్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్ డాక్టర్ నర్సింహా గౌడ్, బీజేపీ జిల్లా కో కోశాధికారి జీడి మబాల చందర్ గౌడ్, బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమార్, బీజేవైఎం నాయకులు సంతోష్ గౌడ్,శుక్రేష్, దినేష్, పవన్, రుత్విక్, సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓంప్రకాష్, జ్యోతిర్మయి, మడిపడిగ జగదీష్ గౌడ్, జగదీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వరమే పరిష్కారంకోసమే ప్రజావాణి కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కారంకోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 147 మంది దరఖాస్తుదారులనుంచి జిల్లా కలెక్టర్ స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు ఆర్జీలపై ప్రత్యేక దృష్టిని సారించి త్వరగా పరిష్కారం చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం పాఠశాల ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారులుగా నియమించబడిన వారికి నిర్దేశించిన లక్ష్యం మేరకు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల హాజరు శాతం పరిశీలించాలని,నెలకంటే ఏక్కువ రోజులు రాని విద్యార్థుల పేర్లు ఎఫ్.ఆర్.ఎస్.నుంచి తొలగించాలని,యానువల్ గైడెన్స్ రిజిస్టర్‌ను అప్డేట్ చేయాలని ఆయన ఆదేశించారు. పాఠశాలల్లో పిల్లల హాజరు శాతం పెరిగేలా చూడాలని ,పాఠశాలను సందర్శించినప్పుడు అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా నిర్మించిన పనుల నిర్వహణ సరిగా ఉందా లేదా పరిశీలించాలన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరివన్ పి.ఆర్డీవోలు మహిపాల్,దశరథ్ సింగ్,జిల్లా అధికారులు జి. ఆశన్న,పెరికె యాదయ్య,వడ్డెన్న కోటాజీ,రాజేందర్,పవన్‌కుమార్,ఇలియాజ్ అహ్మద్,డా. జె. వెంకటి,నరసింహారెడ్డి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరిస్తా

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మాధవి నగర్ కాలనీ లో గల పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృాఎద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కాలనీ లో పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మాధవి నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డు ను , డ్రైనేజి సమస్యను మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, ఎమ్మెల్యే గాంధీ దృాఎష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గారు మాట్లాడుతూ మాధవి నగర్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని అన్నారు ప్రధాన రహదారి లో గుంత పడినప్పుడు డ్రైనేజి పొంగి పొర్లి కాలనీ లోకి చేరుతుంది అని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని ,సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు. మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని సూచించారు. అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృాఎష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ గోవర్ధన్ , డిఇ రమేష్, ఏఈ శ్రావణి ,వర్క్ ఇన్స్పెక్టర్లు మహాదేవ్, రవి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, జిల్లా గణేష్ , కాశినాథ్ యాదవ్ , మాధవి నగర్ కాలనీ వాసులు మధుసూదన్ రెడ్డి, రఘు కుమార్, చిన్న రెడ్డి, కార్తిక్, అనిల్ కుమార్,రాంమోహన్ రావు, మురళి,ఆంజనేయులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను తెలుసుకొని అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు అన్నారు. మూసాపేట డివిజన్లోని అవంతి నగర్ తోటలో స్థానికుల సమస్యలపై అధికారులు కాలనీవాసులతో కలిసి పర్యటించారు. కాలనీలలోని మంచినీటి సమస్య ఎదురవుతుందని అదేవిధంగా డ్రైనేజ్ రోడ్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ కాలనీవాసులకు మంచినీళ్లు సరిపోయే విధంగా వాటర్ వర్క్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ కోసం తవ్విన రోడ్లకు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్, సత్యం , తిరుపతి, నరసింహ రెడ్డి, వెంకటేశ్వరులూ, సుశీలు కుమార్ యాదవ దేవేందర్ , మహేందర్ మరియు జిహెచ్ఎంసి డి .ఈ, వాటర్ వర్క్స్ వి. ప్రకాష్ అధికారులు పాల్గొన్నారు

# సీవరేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం!

## క్షేత్రస్థాయిలో పర్యటనలకు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సమాయత్తం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):నగరంలో దీర్ఘకాలికంగా.. తరచూ సీవరేజీ సమస్యలు తలెత్తే ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఇక నుంచి అలాంటి సమస్యలు తలెత్తే ప్రాంతాలను తాను వారంలో ఒకట్రెండు రోజులు సందర్శిస్తానని వెల్లడించారు. అలాంటి ప్రాంతాలకు సంబంధించిన వివరాలను సమకూర్చుకోవాలని తెలిపారు.ఈ రోజు బేగంపేట్ లోని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్లానర్స్ ఇండియా (ఐటీపీఐ) ప్రాంతీయ కార్యాలయ సెల్లార్ లో నీరు నిలిచి, పార్కింగ్ కు అసౌకర్యంగా ఉన్నందున, ఐటీపీఐ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి.. విజ్ఞప్తి మేరకు ఎండీ అశోక్ రెడ్డి.. ఆ కార్యాలయాన్ని సందర్శించారు. సెల్లార్ లోకి వెళ్లి పరిశీలించారు. అయితే ఉబికి వచ్చిన నీరు వర్షం నీరా? లేదా సీవరేజి లీకేజా? లేదా మంచి నీరా? అనే విషయం తెలుసుకుని.. దానికి అనుగుణంగా సమస్యను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక జీఎం వినోద్ కుమార్ ను ఆదేశించారు. ఒక వేళ సమస్య మంచినీటి పైపు లైన్ లీకేజీ అయితే.. వెంటనే ఆ పైపు లైన్ కు మరమ్మతులు చేపట్టి లీకేజీని అరికట్టాలని సూచించారు. తర్వాత బ్రాహ్మణవాడి లేన్-1లో దీర్ఘకాలికంగా సీవరేజీ సమస్య వస్తుందని పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ఆ ప్రాంతానికి సైతం ఎండీ వెళ్లి పరిశీలించారు. సమస్యను పరిష్కరించే దిశగా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు.



# తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

- సనాతన ధర్మాన్ని నాశనం చేసే కుట్రలను భగ్నం చేయాలి
- హిందూ సమాజ పరిరక్షణకు యువత కంకణ బద్దులు కావాలి
- ఎన్జీఓస్‌కాలనీ శ్రీ గణేష్ దేవాలయంలో ధార్మిక సంఘాల సమావేశంలో ప్రతినిధుల డిమాండ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయంలో వివిధ ధార్మిక సంఘాల ప్రతినిదులు సమావేశమై తిరుమల తిరుపతి దేవస్థానం వారి లడ్డూ ప్రసాదంలో అనేక అపవిత్ర పదార్ధాలు కలపబడి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా, సనాతన ధర్మాన్ని సమూలంగా నాశనం చేసే విధంగా కుట్రలు జరుగుతున్నాయని అట్టి కుట్రలను భగ్నం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆధ్యాత్మిక వేత్తలు, ధార్మిక సంఘాల ప్రతినిధులు ముక్త కంఠంతో అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీ వారి భక్తులకు ప్రసాద విషయంలో, కైంకర్యాల విషయంలో ప్రస్తుత పాలక మండలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్రీయంగా ఆగమశాస్త్రాల విధుల ప్రకారం జరుగుతాయని అభ్యంతర పదార్ధాలేవి లేని విధంగా నివేదనలు ఉంటాయని భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ అపచారాలకు పాల్పడిన అన్ని శక్తులకు తగిన రీతిన శిక్షించాలని ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఇటువంటి దుర్మార్గపు చర్యలను వ్యతిరేకించడానికి యావత హందూ సమాజం కంకణ బద్దులు కావాలని ఈ సందర్భంగా ప్రతినిదులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సిహెచ్ మంగపతిరావు, పెళ్లూరి సత్యనారాయణమూర్తి, ఎం. బాలసుబ్రమణ్యం, సిహెచ్. దుర్గాప్రసాద్, ఇతర సంఘాల నుండి ఎస్. సీతారామశర్మ, ఎం.తాతయ్య, సిహెచ్. శ్రీనివాస్, వి. రాంబాబు, పి. రవి, ప్రముఖ న్యాయవాది వి. సూర్యప్రకాష్, హిందూ పరిరక్షకులు, శ్రీ గణేష్ దేవాలయ సేవా సమితి తరపున పి.వి.కె సోమయాజులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ సిరిపురపు అప్పారావు, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, రవి శర్మ, సిహెచ్. రామక్రిష్ణ, కేవి శేషాచలపతి, సిహెచ్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థలోని సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వ ప్రతినిధి, మాజీ మంత్రిని కలిసిన లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలోని న్యాయవ్యవస్థలో జరుగుతున్నటువంటి అవకతవకలను నిర్మూలించి గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రతినిధి, మాజీ మంత్రి, ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ, నేషనల్ న్యాయవాది సమత సమితి అధ్యక్షులు, సీనియర్ హై కోర్టు న్యాయవాది పద్మారావు లు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, చౌటుప్పల్ బార్ అస్సియేషన్ లైబ్రరీ కార్యదర్శి, హై కోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు, పిపిలు, ఎపిపిలు, స్టాండింగ్ కౌన్సిల్స్ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యలలో ముఖ్యంగా ప్రభుత్వం నియమించే ఏజిపిలు, జిపిలు, స్టాండింగ్ కౌన్సిల్స్, పిపిలు, ఏపిపి లలో సామాజిక న్యాయాన్ని పాటించాలని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు న్యాయవ్యవస్థలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. క్యాడర్ పిపిలను ట్రాన్స్‌ఫర్ విషయంలో లోకల్ నాన్ లోకల్ నిబంధనలు పాటించి పిపి అందరికి సమాన న్యాయాన్ని చేకూర్చాలని, ట్రాన్స్‌ఫర్‌లలో జరిగే అవకతవకలను నిర్మూలించాలన్నారు. జార్ఖండ్ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టంలో న్యాయవాదులకు ఆరోగ్య భీమా, ఫించన్, జూనియర్ న్యాయవాదులకు 5 వేల రూపాయల ఉపకార వేతనం తెలంగాణ ప్రభుత్వం ఇవ్వాలని, న్యాయవాదులకు



రక్షణ చట్టాలను ఏర్పాటుచేసి చట్టబద్దత కల్పించి వృత్తి పరమైన బద్రతను కల్పించాలని సూచించారు. సానుకూలంగా స్పందించిన వివేక్ వెంకటస్వామి ఈ విషయాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నర్రి స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మహాలింగప్ప, వినోద్‌కుమార్, గంగాదేవి రవీందర్, బీరయ్య, సామాజిక వేదిక నాయకులు శ్రీరామ్, యం. చంద్రశేఖర్, రామ ప్రతిజ్ఞ చారి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో పాఠశాల భవనాలు - కొత్తవి నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు విజ్ఞప్తి

### విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ :ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శిథిలావస్థకు చేరిన పాఠశాల తరగతి గదుల్లో విద్యాబోధన చేయకూడదని, చదువుతో పాటు పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, శిథిలావస్థలో వున్న పాఠశాల భవనాల పునర్నిర్మాణానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని రంగారెడ్డి నగర్ 127డివిజన్ లోని గిరినగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన పాఠశాల భవనం కోసం మొరపెట్టుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాఠశాల భవనం పూర్తిగా దెబ్బతిందని, పాఠశాల గదులు శిథిలావస్థకు చేరాయని, ఏ క్షణంలో అయిన కూలిపోయే ప్రమాదం ఉందని పాఠశాల ఉపాధ్యాయులు కూన శ్రీశైలం గౌడ్ కి వివరించారు. గత పదేళ్ల నుండి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పాఠశాల పై కప్పు నుండి నీరు కారుతుందని, చిన్నపాటి వర్షాలకు కూడా వర్షపు నీరు తరగతి గదుల్లోకి వచ్చి చేరుతున్నాయని తెలిపారు. పాఠశాల ప్రాంగణమంత నీటితో, గదులంతా బురదతో నిండిపోతుందని అన్నారు. దాంతో పిల్లలు కింద పడి గాయాల పాలవుతున్నారని, వర్షపు నీటిలో ఎక్కువసేపు ఉండటం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి అవుతున్నారని కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. భవనం ఎప్పుడు కూలుతుందో తెలియక ప్రాణాలు అరి చేతుల్లో పెట్టుకొని విద్య బోధన చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన శ్రీశైలం గౌడ్ ఈ సమస్యపై ఎంఈఓ తో మాట్లాడి త్వరితగతిన నూతన భవనం నిర్మాణం అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయ ప్రకాష్, రిటైర్డ్ హెచ్ఎం అఫ్జల్, పాఠశాల కమిటీ ఛైర్మన్ శ్యామల, మోతే శ్రీనివాస్, సాయి కుమారి, వసుంధర, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులు





మౌలాలి, మేజర్ న్యూస్: మాజీమంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన నాయకులు ఆదివారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్,బీఆర్ఎస్ రాష్ట్ర నేత నందికంటి శ్రీధర్ సహకారంతో తాము అందరం కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు చెప్పారు. ఆరు గ్యారెంటీ హామీలు ఇచ్చి మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో ఘోరంగా విఫలమైందని, దీంతో ప్రజలలో వెల్లు వెత్తుతున్న వ్యతిరేకతను తాము కేటీఆర్ కు వివరించామన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ,వారి సమస్యల పరిష్కారం కోసం శ్రమించాలని కేటీఆర్ తమకు సూచించారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ నిలదీయాలని, ప్రజలతో ఏకమై పోరాడాలని తమకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారన్నారు. కేటీఆర్ ను కలిసిన వారిలో సీనియర్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, వంశీ ముదిరాజ్, మదన్ తదితరులు ఉన్నారు

## జానకి నగర్ పార్క్ టూల్ రూమ్‌లో ఫ్లోరింగ్ వేయించాలని ఎమ్మెల్యేకు వినతి



ఆల్వాలమేజర్ న్యూస్, : ఆల్వాల్ సర్కిల్ 134, డివిజన్ లోని పార్కు లో ఉన్న టూల్ రూమ్ లో ఫ్లోరింగ్ వేయించాలని మల్కాజ్గిరి ఎమ్ ఎల్ ఎ., మర్రి రాజా శేఖర్ రెడ్డి ని ఆయన క్యాంపు కార్యక్రమంలో కలసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్ ఎల్ ఎ., బల్దియా డి. ఈ. తో మాట్లాడి వెంటనే పార్క్ రూంలో ఫోల్లరింగ్ వేయించేందుకు చర్యలు తీసుకువాలని సూచించారు. వినతిపత్రం పత్రం అందించిన వారిలో లెఫ్టినెంట్ కల్ నల్ మోహన్ రావు, వెంకట్ రావు, శ్రీనివాస్ లు ఉన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సిఎం సహాయ నిధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



గాజులరమారం మేజర్ న్యూస్ : పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి అని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ఒక వరం లాంటిదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద అన్నారు. 125 – గాజులరామారం డివిజన్ నెహ్రూ నగర్ కు చెందిన యు. సోమిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చలించి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద 1,10,000 రూపాయలను మంజూరు చేయించగా సోమవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ ఛైర్మన్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం జిల్లా పరిషత్ పాఠశాలలో స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం

## చీపురు పట్టి పాఠశాలను శుభ్రం చేసిన సామ రంగారెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సేవా యజ్ఞం (సేవా పక్వాడ్ ) కార్యక్రమాలలో భాగంగా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం వనస్థలిపురంలోని కాంప్లెక్స్ వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామ రంగారెడ్డి స్వయంగా చీపురు పట్టి పాఠశాల ఆవరణని శ్రమదానం ద్వారా శుభ్రం చేశారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా సామ రంగారెడ్డి తెలిపారు. 2014 అక్టోబర్ 2 న ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల అభ్యున్నతి కోసం స్వచ్ భారత్ అభియాన్ ప్రారంభించారని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలు సుభిక్షంగా ఉన్నారంటూ ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ దీర్ఘాయుష్యతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటూ ఉండాలంటూ ఆయన ఆకాంక్షించారు. దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళుతున్న గొప్ప నాయకుడు నరేంద్రమోడీ అన్నారు. విద్యార్థులందరూ తమ వంతుగా నెలకొకసారి పాఠశాలను శుభ్రపరచాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు అమ్మ పేరిట ఒక మొక్క నాటి సంర ఒక్షించాలని సూచించారు. ప్రతి నెల చివరి ఆదివారం ప్రధాని మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించాలని కోరారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలోని గాంధీజీ విగ్రహాన్ని శుద్ధి చేసి పూల మాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, బిజెపి డివిజన్ అధ్యక్షులు నూతి శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, తడకమళ్ల విజయ్‌కుమార్, కాటం క్రాంతిగౌడ్. నరసింహారావు, రామాంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌకూరు పలు కాలనీలలో సవాలుగా మారిన నీటి సరఫరా..

## మాజీ ఎమ్ఎల్ఏ మైనం పల్లి చొరవతో శరవేగంగా పనులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్, మచ్చబోల్లారం డివిజన్ భరత్ నగర్, ఆర్. జి. కె., వాంబే కాలనీ లలో నీటి సమస్య తీవ్రంగా ఉండతం తో ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, విషయం తెలుసుకున్న సోమవారం మల్కాజ్గిరి శాసన సభ్యులు మైనం పల్లి హన్మాంతారావు, స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ తో కలసి ఆయా కాలనిలలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భరత్ నగర్, ఆర్ జికె, వాంబె కాలనీ లలో నీటి సఫరా ఎప్పుడు సవాలుగా నే ఉంటున్నద నీటి సరఫరా కొత్త షెడ్యూల్ మరిన్ని సమస్యలు సృష్టించడమే తో కొన్ని సార్లు నీటి సరఫరా,15,20 రోజులకు ఒకసారి అందించాదాం జరుగుతుందని దీనితో ప్రజలు వారి రోజు వారి పనులను కూడా నివార్టించుకోవడం కష్టంగా మారిందని కాలనీ ల ప్రజలు వివరించారు. మైనం పల్లి వెంటనే హెచ్. ఎమ్. డబ్ల్యూ. ఎస్ %డ% ఎస్. బి., విభాగం ఎమ్ డి. (ఐ. ఎ. ఎస్ ) అశోక్ రెడ్డి తో మాట్లాడి ప్రజలు ఎదురుకుంటున్న ఇబ్బందులను వివరించారు. ప్రజలు ఎదురుకుంటున్న వివిధ సమస్యలను దృష్టిలో యుంచుకుని నీటి సరఫరా కోసం కొత్త షెడ్యూల్ రూపొందించాలని అధికారులకు సూచించారు. నీటి సరఫరా కోసం ఓవర్ హెడ్ వ్వాటర్ ట్యాంక్ యొక్క ప్రధాన పైప్ లైన్ ను పరిశీలించిన మైనం పల్లి చొరవతో పనులు శరవేగంగా ప్రారంబమయ్యాయి.యి కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు టి మల్లికార్జున్ తో పాటు పలువురు నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## లక్నో పర్యటనలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃస్టడీ టూర్‌లో భాగంగా హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో నగర కార్పోరేటర్లు లక్నో నగరానికి అధ్యయన యాత్ర చేపట్టారు. యాత్రలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఉత్తరప్రదే శ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. స్టడీ టూర్‌లో భాగంగా లక్నోలో పర్యటించిన ఈ యాత్ర హైదరాబాద్ నగరంలో పౌర సౌకర్యాలను మెరుగుపరచడానికి, నగర ప్రజలకు మరింత సౌకర్యవంతమైన జీవితాన్ని అందించడం కోసం ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పర్యటన ట్రాఫిక్ నియంత్రణ పద్ధతులు ఇతర అవసరమైన సేవలను మెరుగుపరచడంపై కూడా దృష్టి పెడుతుందన్నారు. నగరంలోని మౌళిక సదుపాయలను సమీక్షించినట్లు ఈ సందర్భంగా లచ్చిరెడ్డి తెలిపారు. పర్యటనలో భాగంగా యుపి ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాద్‌ను కలిసి సమీకరణలు చర్చించడానికి, వివిధ సమస్యలను పరిష్కరించేందుకు చర్చించడానికి అవకాశం లభించిందని ఆయన తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్..ఉప్పల్ డివిజన్ మాజీ కార్పోరేటర్ మేకల అనల హన్మంత్ రెడ్డి మాతృమూర్తి మేకల అలివేలమ్మ కోద్ది రోజుల క్రితం మృతి చెందారు.దీంతో సోమవారం చర్లపల్లి డివిజన్ కార్పోరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గోన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**ఆచూకి లభించిన వారు సనత్‌నగర్ పీఎస్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్సై కృష్ణ గౌడ్ విజ్ఞప్తి**



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. సనత్‌నగర్ పీఎస్ పరిధిలోని భరత్‌నగర్ మార్కెట్‌లో కొంత కాలంగా బిక్షాటన చేస్తు జీవిస్తున్న వ్యక్తి ఈ నెల 4తేదిన కదలేని స్థితిలో ఉన్నాడని స్థానికులు పీఎస్‌కు సమాచారం ఇచ్చిన మేరకు పోలీసులు 108 వాహనం సహాయంతో గాంధీ హసుపత్రికి తరలించి ఆ వ్యక్తికి చికిత్స చేయించారు. ఆదివారం అతను మరణించినట్లు డాక్టర్లు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అతని మృతదేహాన్ని మార్చురిలో భద్రపరిచి కుటుంబ సభ్యుల ఆచూకి కోసం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కుటుంబ సభ్యలకు సమాచారం ఇవ్వాలని 4వ తేది నుండి ప్రయత్నిస్తున్న వారి ఆచూకి లభించడం లేదు. 50 నుండి 60 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న ఈ ఫోటోలో ఉన్న వ్యక్తిని గుర్తించిన వారు వెంటనే పీఎస్‌లో గాని ఈ క్రింది ఫోన్ నెంబర్లపై సమాచారం ఇవ్వాలని సూచించారు. 8331013246, 9490617132

# దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే తలసాని



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్: దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో జరిగే దళిత జర్నలిస్ట్ చైతన్య సభ కరపత్రాలను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆవిష్కరించారు. ఈనెల 27న రవీంద్రభారతిలో నిర్వహించే సభకు హాజరుకావాలని కోరుతూ వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను దళిత జర్నలిస్టు ఫోరం ప్రతినిధులు కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని, అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని, దళిత సీనియర్ జర్నలిస్టులకు నామినేట్ పోస్టులు కల్పించాలని తదితర అంశాలపై సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రాజు, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు బాబురావు, గ్రేటర్ కార్యవర్గ సభ్యులు సీనియర్ జర్నలిస్టులు రాములు, మహేందర్, రాయుడు, సాగర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

**సామాజిక కార్యకర్త, టీ.డీ.పి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకోట్లాది మంది భక్తులు మనోభావాలు దెబ్బతీసే విధంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూను అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత డిమాండ్ చేశారు. సమాజంలోని సనాతన ధర్మాన్ని సమూలంగా నాశనం చేసే విధంగా కుట్రలు జరుగుతున్నందున అట్టి కుట్రలను భగ్నపరిచే విధంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీ వారి భక్తులకు ప్రసాద విషయంలో, కైంకర్యాల విషయంలో ప్రస్తుత పాలక మండలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్రీయంగా ఆగమశాస్త్రాల విధుల ప్రకారం జరుగుతాయని, అభ్యంతర పదార్థులేవి లేని విధంగా నివేదనలు ఉంటాయని భరోసా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తప్పు చేసిన వారు ఎంత పెద్ద వారైనా వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత ప్రభుత్వాన్ని కోరారు. పవిత్రమైన శ్రీవారి ఆలయం ప్రసాదం లడ్డూను అపవిత్రం చేయడం హేయమైన చర్య అని కోట్లాది మంది రజల మనోభాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని గద్దె విజయ్‌నేత డిమాండ్ చేశారు.

# నటుడు కార్తికేయకు బిసి నాయకుడు గౌర్రె కంటి వెంకటేష్ శుభాకాంక్షలు



**కార్తికేయను శాలువాతో సత్కరించిన వెంకటేష్**

వనస్థలిపురం,మేజర్‌ర్యూస్ఃప్రముఖ సినీ నటుడు కార్తికేయ పుట్టిన రోజును పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం బిసి నాయకుడు గౌర్రెకంటి వెంకటేష్ కార్తికేయను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్తికేయ నివాసంలో ఆయనను కలిసిన వెంకటేష్ పుష్పగుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సినీ రంగంలో ప్రవేశించిన అనతి కాలంలోనే ప్రేక్షకుల ఆదరాభిమానులు చూరగొన్న కార్తికేయ రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ సినిమాలలలో నటించి అగ్రశ్రేణి నటుడుగా ఎదగాలని ఆకాంక్షించారు.

## బొల్లారంలోని పాలు, పాల ఉత్పత్తుల కేంద్రంలో చోరీ

ఆల్వాల్,మేజర్ న్యూస్ : బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలో దొంగలు ఓ పాలు, పాల ఉత్పతతులను విక్రయించే కేంద్రం లో సోమవారం అర్ధరాత్రి దొంగతనానికి పాల్పడ్డ సంఘటన చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొల్లారం లోని ఆర్. ఎస్. ఐ., క్లబ్ సమీపంలో గల పాలు, పాల ఉత్పతతులను విక్రయించే కేంద్రం లో దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు.ఈ సంఘటనలో కాష్ కౌంటర్ లోని నగదు, సిసిటివి కెమెరాలను, నెట్వర్క్ సెటప్, టి. వి. ని కుడా దొంగిలించడం జరిగిందని తెలిపారు.పోలీసులు ఎఫ్. ఐ.ఆర్. నమోదు చేసి నిందితుల ఆచూకీ కోసం గాలిస్తున్నామని పోలీస్ లు తెలిపారు.సంఘటనా స్థలంలో విజువల్స్ లేక పోవడం వల్ల అక్కడకు దగ్గరలో ఉన్న ఎస్. బి. ఐ., ఎ. టి. ఎమ్ సి. సి. ఫుటేజ్ అధికారికంగా కోరడం జరిగింది అని పోలీసులు తెలిపారు.

# లక్నో స్మార్ట్ సిటీని సందర్శించిన జిహెచ్ఎంసి మేయర్ బృందం







హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): లక్నో స్మార్ట్ సిటీలో బెస్ట్ ప్రాక్టీసెస్ అధ్యయన పర్యటనలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి 40 మంది కార్పొరేటర్లతో కలిసి సోమవారం లాల్ బాగ్ లోని లక్నో స్మార్ట్ సిటీ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ మూడు కమాండ్ సెంటర్లలో నిర్వహిస్తున్న కార్యకలాపాలను మేయర్ బృాఎందం పరిశీలి ంచింది. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కమాండ్ సెంటర్: బ్యాటరీతో నడిచే ఆటోల ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ జరుగుతున్నట్లు, ప్రతి కాలనీలో షెడ్యూల్ సమయం మేరకు నిర్దేశించిన రూట్ లలో ఆటోలు వెళ్లేలా ఆటోల కదలికలను సిస్టం కంట్రోల్ రూం నుండి పర్యవేక్షిస్తున్నట్లు పరిశీలించారు. ఆటోలు వెళ్లనట్లైతే గుర్తించి కమాండ్ కంట్రోల్ సెంటర్ సంబంధిత సూపర్వైజర్ ను అక్కడకు పంపి వాకీటాకి ద్వారా అప్రమత్తం చేయడం జరుగుతుంది. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా ఆటోల ద్వారా ఇంటింటికి వెళ్లి చెత్త సేకరిస్తున్నారని, తడి, పొడి చెత్తను విడిగా ఇచ్చేలా సంబంధిత ఏజెన్సీ పౌరులకు అవగాహన కల్పిస్తున్నట్లు గమనించారు. సేఫ్ సిటీ కమాండ్ సెంటర్: మహిళలు, పిల్లల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతున్నారు. ఈ కమాండ్ సెంటర్ లో ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, స్త్రీల పై వేధింపులు, అత్యాచారాలు జరగకుండా నిశితంగా పర్యవేక్షిస్తు న్నట్లు గుర్తించారు. వివిధ నగర కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి 1 ఆధారిత సాఫ్ట్ వేర్ సిస్టం ద్వారా పర్యవేక్షణ చేస్తూ ఏవేని అనుమానిత సంఘటనలు దృష్టిలోకి వచ్చినట్లైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించి వాటిని నియ ంత్రిస్తున్నారు. ఆర్టీసీ బస్సులలో కూడా కెమెరాలు ఉన్నాయని, మహిళలకు ఏదేని సహాయం అవసరమైతే పానిక్ బటన్ ను నొక్కినట్లైతే కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది వెంటనే స్పందించి వారికి సహాయం అందిస్తున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఒక బస్ లో ప్రయాణికులు ఎక్కుతుండగా ఆ డ్రైవర్ ఫోన్ లో మాట్లాడుతుం డటం జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గమనించి కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బందిని డ్రైవర్ తో మాట్లాడాలని కోరగా వెంటనే సంబంధిత సిబ్బంది డ్రైవర్ కు ఫోన్ చేసి వెంటనే ఫోన్ చేసి బస్సు నడువుతూ ఫోన్ మాట్లాడటం చేయకూడదని హెచ్చరించడంతో డ్రైవర్ స్పందించి తక్షణం ఫోన్ ఆఫ్ చేశారని మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం చాలా బాగా ఆకట్టుకుందని అన్నారు. కెమెరా రిజల్యూషన్ (ఫోకస్) చాలా ఎక్కువగా ఉందని, వాహనం నంబర్, వాహనంలో వ్యక్తులు తీసుకువెళ్లే బాటిళ్లలో ఉండే ద్రవం తదితర స్థాయిలో పర్యవేక్షణ ఉన్నట్లు గమనించారని, ఇది చాలా ఉపయోగకరంగా ఉన్నట్లు గుర్తించామని మేయర్ తెలిపారు. **ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ కమాండ్ సెంటర్:** అన్ని ట్రాఫిక్ జంక్షన్లను సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు గుర్తించామని అన్నారు. అనంతరం మేయర్, కార్పొరేటర్ల బృా ఎందం యూపీ దర్శన్ పార్క్ గా పిలువబడే వేస్ట్ టూ వండర్ పార్కును సందర్శించారు. ఈ పార్కులో ఇనుప తుప్పు, నాలుగు చక్రాల స్క్రాప్ లు, రోలింగ్ షెటర్లు వంటి వ్యర్థ పదార్థాలతో నిర్మించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్నో కార్పొరేషన్ అధికారులు బారా ఇమాంబారా, లక్నో విధాన సభ, ఝాన్సీ పోర్ట్, మధుర లోని బాంకే బిహారి, బృాఎందా వన్ దేవాల యాలు, బలరాంపూర్ లోని దేవి పటన్ మందిర్, తాజ్ మహల్, వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయం, దుద్వ నేషనల్ పార్కు వంటి స్మారక చిహ్నాల నమూనాలను ఈ పార్కులో నిర్మించను న్నట్లు మేయర్ బృా ఎందానికి తెలిపారు.

ఆయా విధానాలు బాగున్నాయని, నగరాల్లో స్వచ్ఛత వురోగతి సాధించడంతో పాటు మరిన్ని బెస్ట్ ప్రాక్టీసెస్ అమలుతో స్వచ్ఛ నగరాలుగా తీర్చిదిద్దవచ్చని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు కార్పొరేటర్లు కక్కిరేని చేతన, కొంతం దీపిక, బండారు శ్రీవాణి, డా.బి.సురేఖ, సి.రాజ్యలక్ష్మి, జె.శ్వేత, బి.భాగ్యలక్ష్మి, కొప్పుల నర్సింహారెడ్డి, తోకల శ్రీనివాస రెడ్డి, కె.రవికుమార్, ఏ.భాగ్యలక్ష్మి, చీర సుచిత్ర, వంగ మధుసూదన్ రెడ్డి, గున్నాల సునిత, కొత్తకాపు అరుణ, సి.హెచ్.అరుణ, రాకేష్ జైస్వాల్, ఎం.సంగీత, ఊరపల్లి శ్రావణ్, చెరుకుపల్లి తార చంద్రారెడ్డి, మచ్చనపల్లి సుప్రియ, కె.నవజీవన్ రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, జె.ప్రభుదాసు, దేవేందర్ రెడ్డి పన్నాల, దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, సి.ఎన్. రెడ్డి, రాగుల వెంకటేశ్వరరెడ్డి, బానోతు సుజత, వి.జగదీశ్వర్ గౌడ్, ఎస్.స్వర్ణరాజ్, బి.పూజిత, రాగం నాగేందర్ యాదవ్, వనం సంగీత యాదవ్, షేక్ హమీద్, మహాలక్ష్మి రామన్ గౌడ్, ఎం.రజిత, ఓ.ఎస్.డి విజయ్ కృాఎష్ణ, ఇండోర్ లక్నో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ (ఎస్.డబ్ల్యూ.ఎం) ఆర్. శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# 52వ రామాయణ మేళా నిర్వహణకోసం ప్రత్యేకంగా కమిటీ ప్రతినిధులను నియమించిన గోవింద్ రాఠి




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాజస్తాని ప్రగతి సమాజ్,ఏగ్జిబిషన్ సోసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే దసరా సమ్మేళనం కార్యక్రమాన్ని నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్లో అక్టోబరు,3వ తేదినుంచి 12వ తేదివరకు జరుగనున్న 52వ రామాయణ మేళా కమిటీ సమావేశం రాజస్థాని ప్రగతి సమాజ్ ప్రధాన కార్యదర్శి గోవింద్ రాఠి అధ్యక్షతన కోఠిలోని హస్మత్ గంజ్లో జరిగింది. ఈ సమావేశంలో సమితి అధ్యక్షులు కమల్ నారాయణ్ అగర్వాల్ ,మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్ రాఠి,మేళాకు సంబంధించిన వివిధ కమిటీ ప్రతినిధుల పేర్లను ప్రకటించారు. 10 రోజులపాటు కొనసాగే రామాయణ్ మేళాలో నిర్వహించే వివిధ కార్యక్రమాలకు ప్రత్యేకంగా కమిటీ ప్రతినిధులను నియమించి, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తగిన నిర్ణయం తీసుకోవడం జరిగిందని కమల్ నారాయణ అగర్వాల్,గోవింద్ రాఠిలు తెలిపారు.

# అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున క్యాన్సర్ రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ఎస్.ముజీబ్హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు టి.ఎన్.జి.ఓస్ యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం రెడ్హిల్స్లోని మెహిదీ నవాబ్జంగ్ క్యాన్సర్ ఆసుపత్రిలో 600 మంది నిరుపేద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్కుమార్,సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, వైదిక్,శ్రీధర్ నాయుడు,ఖాలీద్,ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్,ముస్తఫా షరీఫ్, హబీబ్ ఛావూష్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముజీబ్హుస్సేనీ మాట్లాడుతూ దూర ప్రాంతాలనుంచి వచ్చే రోగుల సహాయకులకు అన్నదానం చేయడం,దేవుడు తనకు ఇచ్చిన గొప్ప వరంగా భావిస్తున్నట్లు,తాను జీవించి ఉన్నంత కాలం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి,వారి ఆకలిని తీరుస్తానని ఆయన చెప్పారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్లి**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతలో ఎక్కడ రాజు పడకుండా, వేగవంతంగా పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం 125 గాజుల రామారం డివిజన్ యండమూరి ఎన్క్లేవ్, ద్వారక నగర్ ఫేజ్ -1 కాలనీల నందు 35 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్నటువంటి సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య, డివిజన్ జనరల్ సెక్రటరీ నవాబ్ బాయ్, సుంకరి చందు, మూసా ఖాన్, గోవర్ధన్ రెడ్డి, బోయిని మహేష్, మసూద్, లక్ష్మణ్, తారా సింగ్, షాకిర్, జునైద్, ఆంజనేయులు, హమీద్, వీరన్న, మహిళా అధ్యక్షురాలు సంధ్య, నాయకురాలు పార్వతి, ఊర్మిళ, దుర్గ, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చందు, సుమన్ రెడ్డి, శేఖర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# బి.సి.కులాల సంక్షేమానికి-బిజెపి అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన దివంగత నేత కాచి ప్రకాశ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః సీనియర్ బి.జె.పి. నేత,సంఘ సేవకులు,బి.సి. కులాల సంక్షేమ ప్రధాత దివంగత నేత ఎం. కాచి ప్రకాష్ మరణం ఏన్నటికి మర్చిపోలేనిదని,గత నాలుగు దశాబ్దాలుగా ఆయన కేవలం బి.జె.పి. పార్టీనే నమ్ముకుని, ఏనాడు పార్టీకి సంబంధించిన ఉన్నత పదవులుగాని, నామినేటెడ్ పదవులుగాని ఆశించకుండా నిరంతరం పార్టీనే నమ్ముకుని,పార్టీకోసం అహర్నిశలు పాటుపడ్డ నీతి,నిజాయితీగల నేత ఎం. కాచి ప్రకాష్అని పలువురు శ్లాఘించారు. కార్వాన్ రాంసింగ్పురా సత్యనారాయణనగర్లోగల మోహినీ ఫంక్షన్ హాల్లో కార్వాన్ బి.సి. ఐక్య వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ ఆడ్కి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో పలువురు ప్రముఖులు పాల్గొని,ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆడ్కి మల్లికార్జున్ మాట్లాడుతూ కాచి ప్రకాష్ కేవలం బి.జె.పి. పార్టీకే కాకుండ బి.సి.కులాల అభివృద్ధికోసం, కాచి సంఘం పటిష్టతకోసం అహర్నిశలు పాటుపడ్డారని, కాచి సంఘంకోసం ప్రత్యేకంగా బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హాయంలో తనవంతు బాధ్యతగా కృషి చేయడంతో, బి.సి. ఆత్మ గౌరవాల భవనంకోసం అప్పటి రాష్ట్ర ప్రభుత్వంద్వారా 20 గుంటల స్థలాన్ని మంజూరు చేయించడంలో ఆయన ఏనలేని కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. కాచి ప్రకాశ్ చిన్న,పెద్ద అనే తేడా లేకుండా అందరిని ఎంతో ఆప్యాయతగా పలకరించి, అందరితో మంచి స్నేహ బంధాన్ని ఏర్పాటు చేసుకునేవారని ఆయన చెప్పారు. ఆయన మరణం బి.సి. కులాలకు,బి.జె.పి. పార్టీకి తీరని నష్టానికి గురిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్కుమార జాయింట్ సెక్రెటరి అంబటి శ్రీనివాస్, జింకా కృష్ణ, నర్సింగ్రావు,రంగ్రాజ్,వెంకటేష్, పంబి శ్రీనివాస్,సీమల శంకర్తోపాటు పలు కులాల ప్రతినిధులు,బస్తీ సంఘాల ప్రతినిధులు,బి. జె.పి.పార్టీ నేతలు,కాచి సంఘం నేతలు,బస్తీవాసులు పాల్గొని,ఘనంగా దివంగత నేత ఎం. కాచి ప్రకాష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.